Regd No. M 1118

సంపుటం 49 సంచిక 200

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

మంగళవారం 23-10-1962 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయా పైసలు

ఆంధ్ర పత్రిక చందా వివరం

దినపత్రిక ఆదివారపు సంచికతో సహా

	రూ	పై సె
సంవత్సరం చందా	28	00
అర్ధ సంవత్సరం చందా	14	00
మూడు నెలల చందా	7	00
నెల చందా (పోస్టుఖర్చు)	2	50
విడిప్రతి వెల (రాయితీ లేకుండా)		7
ఆదివారపు దినపత్రిక		12

(చందాలు ముందుగా చెల్లించవలెను)

సమస్త చర్మ వ్యాధులకు అద్భుత చికిత్స
కేటలాగు—వలపో ఉచితం స్టాకిస్టులు, ఏజంటులు అన్నిచోట్ల కావలెను
టి. వి. రెడ్డి అండ్ కో., (రిజిస్టర్డు)
హెడ్ ఆఫీసు గోపాలపురము (పో) తణుకు, తూ. గో. జిల్లా
మా బ్రాంచి ఆఫీసులు
గంగాప్రసాద్ ధర్మశాలవద్దు, పెయింట్ మేరిరోడ్, సికింద్రాబాద్ 2 (ఉర్సు) సుభాష్‌నగర్, వరంగల్ 3 చిన్నబజారు-కొత్తగూడెం, 4 పూర్ణా వందనా భవనం, గాంధీనగరం, విజయవాడ 5 ట్రంకురోడ్-ఒంగోలు 6 పాతకాంగ్రెస్ ఆఫీస్ వద్ద కొత్తబజారు, కరీంనగర్

'భారత్‌పై చైనా దాడి నీతిబాహ్యమైన సాహసం:' అమెరికా ఖండన

ఢిల్లీపట్ల సానుభూతి: సైనిక సామగ్రి విక్రయానికి సంసిద్ధత

చలి ముసిరితే అంతా చల్లబడగలదని ఆశ

వాషింగ్టన్, అక్టోబర్ 22

హిమాలయాలలోని భారతస్థావరాలపై చైనా దళాల ముట్టడి నీతినియమాలు మంటగలిపి భారత అఖండత్వాన్ని చెరప సాహసించడమేనని అమెరికా విదేశాంగశాఖ నిన్న ఖండించింది

చైనా సాగిస్తున్న హింసాయుత దురాక్రమణ చర్య అమెరికాకు దిగ్భ్రాంతి కలిగించినట్టు కూడా విదేశాంగశాఖ తెలియపరిచింది.

ప్రకటన వివరాలు

"భారతదేశంపై చైనా కమ్యూనిస్టుల హింసాత్మక దౌర్జన్యపూర్వక దాడులు, గరాక్రమణలు మాకు దిగ్భ్రాంతి కలిగించినవి భారత ప్రాదేశిక అఖండత్వాన్ని భంగపరచేందుకు ప్రయత్నించిన నీతిబాహ్యమైన చైనా దాడివల్ల భారత్ ఎదిరిస్తున్నకి భారత్‌కు అమెరికా సానుభూతి కలదు"

సైనికసామగ్రి సరఫరా

అమెరికాలో సైనికసామగ్రిని కొనడానికి భారతప్రభుత్వం ఎట్టి ప్రతిపాదన చేసినా దానిని సానుభూతితో పరిశీలించి ప్రభుత్వంపరిశీలించగలదని అధికారులు పునరుద్ఘాటించారు అయితే తమకు తెలిసినంతవరకు న్యూఢిల్లీనుంచి ఎటువంటి అధికారపూర్వకమైన అభ్యర్థనా అందలేదనికూడా వారన్నారు

అమెరికా ఆందోళన

గత కొంతకాలంగా భారత్-చైనా సరిహద్దులలో జరుగుతున్న తీవ్ర పోరాటంలో చైనాదళాల పురోగతిపట్ల అమెరికన్ అధికారులు ఆందోళన వ్యక్తపరిచారు అప్పటి పరిణామాలను ప్రభుత్వంవారు అమితి జాగ్రత్తగా పరిశీలిస్తూ వున్నారు అయితే కమ్యూనిస్టు చైనాకు భారత ఉత్తర సరిహద్దులలో సైనికంగా పాల్గొందడల చిందికొద్దిపాటిదేనే అభిప్రాయంలో అమెరికన్ అధికారులు వున్నారు.

తీరికాలం కొరుగా ప్రవేశించేలోగా కొలపులు వదిలపరచుకొనవలసి చైనీయులు ఆశయమై పుంటుందంటున్నారు చలికాలంవల్ల పెద్దపెట్టున చైనీక చర్యలు జరిగే వీలుండదేమోదు

రక్షణ సిబ్బంది కర్తవ్య నిష్ఠ

అంబాలా, అక్టోబర్ 21

ఉత్పత్తి అధికమై పరిహార్థ ప్రాంతాలకు పరికరాలు సత్వరం అందటానికి వీలుగా రక్షణసంస్థలలోని సిబ్బంది అంతా ఎక్కువ గంటలు పని చేయాలని అంబాలా రక్షణ సిబ్బంది తుండలి నేడు తీర్మానించింది

రక్షణ సంస్థలలో పనిచేసే కొరత ఉద్యోగులకు తూటాలు రే సంఘాలు ఈ తుండలిలో పథ్యత్వం కలిగి వున్నారు

చైనా దురాక్రమణవల్ల ఏర్పడిన ప్రస్తుత ఉపద్రవస్థితిలో ప్రధానమంత్రిలో అ చందన విధేయతను పకటిస్తూనూ, పూర్తి సుద్ధతుకు హామీనిస్తూనూ కొడా ఈ తుండలి పరోక్ష తీర్మానం చేసింది

చెయూల్ ప్రాంతంలో భీషణ పోరాటం

భారతసేనలే పెద్దపెట్టున దాడి ప్రారంభించాయని చైనా ఆరోపణ

పెకింగ్, అక్టోబర్ 22 ఈ రాత్రి భారతదేశ ప్రాంతములో ఇరాక్ ఉదయం భారత సైనికదళాలు చైనా భూభాగం రక్షణలపై పెద్దపెట్టున దాడి ప్రారంభించాయట్టు పత్రచైనా వార్తాసంస్థ ప్రకటించింది

అత్యారక్షణార్థము చైనా సరిహద్దు రక్షకులు ఎదురుదెబ్బ తీయవలసి వచ్చినట్టు, పోరాటము ఇంకా కొనసాగుతున్నట్టు ఆ వార్తాసంస్థ అంటోంది

భారతసేనలు చైనాకు చెందిన చయూల్ ప్రాంతములోని షియాలి కంగ్ అనే స్థావరంపై దాడి చేసినట్టు ఈ వార్తాసంస్థ ప్రకటించింది

ఈ షియాలికంగ్ పెక్ కూపాన్ భరిహద్దుకు తూర్పుకొసలో వున్నదట

తూర్పు సరిహద్దున అనేక పాత్రలను చైనాసేనలు ప్రాధేయ పరచుకున్నవని, తత్ఫలితమే లడక్ రంగంలో కూడా అనేక బలీయమైన స్థావరాలు తిరిగి పశీపరుచుకోడమైందని నిన్న పకచైనా వార్తాసంస్థ ప్రకటించింది

తూర్పున నిన్న తీవ్రమైన కాల్పులతో భారతి సేనలు కొత్తదాడి ప్రారంభించాయని, చైనా సేనలు పటు దళాలు ఆత్మరక్షణ పోరాటం సాగిస్తున్నవని ఈ వార్తసంస్థ వెల్లడించింది

సమితిలో చైనా: భారత్ అభిమతం

సంఘర్షణలకు, సభ్యత్వానికి ముడిలేదని వెల్లడి

విశ్వరాజ్యసమితి, న్యూయార్క్, అక్టోబర్ 22 భారత్-చైనా సరిహద్దు సంఘర్షణలవల్ల విశ్వరాజ్య సమితిలో చైనాకు సభ్యత్వమివ్వడంపట భారత్‌కు ఇంతేదరకల సమ్మతి మారలేదని భారత ప్రతినిధి ఒకరు నేడిక్కడ వెల్లడించారు

"సమితిలో చైనా వుండాలనే మా అభిమతం పరిహార్థు పోరాటానికి సమితి సభ్యత్వానికి, దాని సంబంధించి సంతరరకు ముడిలేదు సరిహద్దు వివాదాన్ని సమితికి నివేదించే ఉద్దేశం కూడా భారత్‌కు ప్రస్తుతం లేదు" అని అయన వివరించారు

సమితిలో చైనాప్రతినిధి పాల్గొనే విషయం పోనుపారంగాడు సమితి సర్వసభ్యత సభలో చర్చకు రాగలదు

నెహ్రూతో భూటాన్ ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 22 భూటాన్ ప్రధానమంత్రి శ్రీ జిగ్మిదోర్జీ ఇవాళ ఉదయం కలకత్తానుంచి ఇక్కడికి వచ్చారు భారత భూభాగంపై చైనా పెద్ద ఎత్తున దాడి ప్రారంభించి సంగతులు ఏర్పడిన పరిస్థితి అయన నెహ్రూతో చర్చిస్తారు

విలేఖరులకు కలుసుకోగా నెహ్రూతో కూడా దీనిపై ఒక ప్రకటన చేస్తారని అయన వెల్లడించారు

భారత్ చైనా దాడికి కారణం

మలయా ప్రధాని వ్యాఖ్యానం

కుదాస, అక్టోబర్ 22 చైనా భారత్‌పై దాడి జరపటానికి కారణం ప్రపంచంలోని తూర్పుభాగంలో తిరుగుబాటు కొనసాగుతూ వుండడం దని కొనగొంటలేనని కేంద్ర పరిపాలనా పరిధిలోని పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ మలయా ప్రధాని, శ్రీ టంకు అబ్దుల్ రెహ్మాన్ నేడు తెలిపారు

చైనా టిబెట్‌ను కైవశం చేసుకున్నప్పటి నుంచి ఏం జరుగుతుందో మంగు గానే తమకు తెలుసునని చైనా భారత్‌పై కన్నువేసిందని భారత్ సరిహద్దులకు మరింత దగ్గరగా రావాలని పథకం వేసిందని శ్రీ టంకు తెల్పారు

పాదన చేసినా దానిని సానుభూతితో కాకుండా ప్రభుత్వంపరిశీలించగలదని అధికారులు పునరుద్ఘాటించారు అయితే తమకు తెలిసినంతవరకు న్యూఢిల్లీనుంచి ఎటువంటి అధికారపూర్వకమైన అభ్యర్థనా అందలేదనికూడా వారన్నారు

అమెరికా ఆందోళన

గత కొంతకాలంగా భారత్-చైనా సరిహద్దులలో జరుగుతున్న తీవ్ర పోరాటంలో చైనాదళాల పురోగతిపట్ల అమెరికన్ అధికారులు ఆందోళన వ్యక్తపరిచారు అప్పటి పరిణామాలను ప్రభుత్వంవారు అమితి జాగ్రత్తగా పరిశీలిస్తూ వున్నారు అయితే కమ్యూనిస్టు చైనాకు భారత ఉత్తర సరిహద్దులలో సైనికంగా పాల్గొందడల చిందికొద్దిపాటిదేనే అభిప్రాయంలో అమెరికన్ అధికారులు వున్నారు.

తీరికాలం కొరుగా ప్రవేశించేలోగా కొలపులు వదిలపరచుకొనవలసి చైనీయులు ఆశయమై పుంటుందంటున్నారు చలికాలంవల్ల పెద్దపెట్టున చైనీక చర్యలు జరిగే వీలుండదేమోదు

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌తో ఇష్టాగోష్ఠి జరుపుతున్న మలయాప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రహమాన్ మలయాప్రధాని 21 న మద్రాసు వచ్చారు మూడురోజులు ఇక్కడ ఉంటారు.

రాజాజీ ప్రతినిధివర్గం స్వదేశానికి పునరాగమనం

ఈ ఏడాది ఆఖరుకు అణ్వస్త్రపరీక్షలు ఆగిపోవచ్చున్న ఆశతో వచ్చినట్లు ప్రకటన

బొంబాయి, అక్టోబర్ 22

అణ్వస్త్రపరీక్షలు నిషేధ విషయంలో ఈ ఏడాది ఆఖరుకు ఆగిపోవచ్చన్న ఆశతో తమ స్వదేశానికి తిరిగి వచ్చినట్లు గాంధీ శాంతిసంస్థ ప్రతినిధివర్గం నేటి ఉదయం ఇక్కడకు రాగానే ఒక ప్రకటన చేసింది

జెనీవా, అమెరికాలలో జాలుగు వారాలపాటు పర్యటించివచ్చిన ఈ ప్రతినిధి బృందానికి నాయకుడు శ్రీ రాజగోపాలాచారి వీరు, శ్రీ దివాకర్, నేడు బొంబాయి చేరారు మూడవ సభ్యులు శ్రీ వి కిషన్ పుణ్యాడరోజులక్రితమే బొంబాయికి వచ్చారు

ఈ ప్రకటనలో ఇలా పేర్కొన్నారు

"శ్రీ మాక్మిలన్, శ్రీ కెనెడీ చేసిన వ్యాఖ్యానాలు మాకు కొంత ఆశ, సంతృప్తి, కలిగించాయి మేము దర్శించిన జరిపిన వారందరూ ఎంతో ఆసక్తితో, గౌరవం, స్నేహభావం ప్రదర్శించారు"

"తమ పరిశీలన గురించి అణ్వస్త్ర రాజ్యాల మధ్య కప్పందం సాధించడానికి మేము పాటుపడ్డ ప్రయత్నాలను శ్రీ కెనెడీ, శ్రీ గ్రోమికో, హర్షించారు మా కార్యక్రమం కొనసాగింపుకు ఇది ఎంతో ప్రోత్సాహం ఇచ్చింది రష్యా అమెరికాల మధ్యగల అగాధాన్ని పూడ్చడానికి మేము చేసిన సూచనలపట్ల శ్రీ మాక్మిలన్ కూడా సానుభూతి కనబరచారు"

"మేము దర్శించి చోట్ల ఉన్నతి పదవులలో వుండి ప్రముఖులు ప్రభుత్వంలో కాని, విశ్వవిద్యాలయాలలో గాని పల్లడించిన భావాలను బట్టి చూడగా అణ్వస్త్రపరీక్షల విషయలో తమ ఆయా రాజ్యాలు గుర్తించే పుష్టులు లేవింది వాతావరణం కలుషితం కానివ్వరాదని కోరే హక్కు మానవాళికి కలదని మేము వారికి చాలావరకు చెప్పాం ఈ విధంగా మా ప్రతినిధి వర్గం ఒక్క భారతదేశానికేగాక యావత్తు మానవకోటికే ప్రాతినిధ్యం వహించిందని చెప్పగలం"

"వాస్తవానికి శ్రీ రాజగోపాలాచారి 19 తేదీన అరగంటపేపు సంభాషించారు బాగా ఎంతో సానుభూతి, సద్భావం, కనబరుచారు ఈ విషయ సమయంలో మానవాళి తరఫున మాకే ఉద్యమానికి సహాయపడవలసిందిగా కోరారు శ్రీ రాజగోపాలాచారి అర్థించారు తిరుపనుయం వచ్చినపుడు సముచితంగా హత్తుడగలమని బాగా హామీనిచ్చారు అంతవరకు ఆయన ఆతిథ్యాన్ని వుండాలి

పుస్తుది"

"సమితి అధ్యక్షులు, కార్యదర్శి కూడా మా ఆశయం పట్ల ఎంతో ఆసక్తి చెల్లడించారు"

"నిరాయుధీకరణ, అణ్వస్త్ర పరీక్షల విషయంలో ఏకపక్షంగా చర్యలు తీసుకోవలసినప్పటికీ చిక్కులకు దారితీస్తుందని జాతీయ ధిక్కారమూడా చూపకూడదని అమెరికా రష్యాల నాయకులకు చెప్పారు అణ్వస్త్ర పరీక్షలు మన్మంగు ఆగిపోయినా, అణ్వస్త్ర నివర్గ ఆశేది ఆలస్యమే ఘటిపోతుంది కనక మా ఉద్యమం కొంతి కృషిలో ప్రారంభి చర్యలు అన్ని ఖండాలలోను ప్రజాభిప్రాయ సేకరణ ముంగు జరగాలి"

"అమెరికా, బ్రిటన్‌లలో పెక్కు శాంతిసంఘాలతో మేము సంప్రతించాం వారు అణ్వస్త్ర తయారీకి, విస్తృత చర్యలకు వాడ వినియోగానికి, వ్యతిరేకంగా ప్రపంచ ప్రజలను సంఘటితపరచాలని మాకు విజ్ఞప్తిచ్చారు దీనిని గాంధీ శాంతిసంస్థ కార్యక్రమ కనపడదిస్తాం"

వాషింగ్టన్‌లో భారతీయ రాయబారి శ్రీ బి కె నెహ్రూ, లండన్‌లో భారత హైకమీషనరు శ్రీ చాగ్లా, సమితిలో ప్రతినిధి శ్రీ లి యన్ ఇంద్రి, పూర్తి సహకారం లేనిదే మా యాత్రి ఫలించదు కాదు కూడా అధికారప్రతినిధివర్గం కాని అన్నిచోట్ల మాకు గౌరవమర్యాదలు లభించాయి"

శాంతిక్రిజ్ విద్యా గాంధీస్మారకనిధి కార్యదర్శి శ్రీ కొండ, సర్వోదయ పార్టీ కార్యదర్శి శ్రీ మహాదేవ్ స్వాగతమిచ్చారు

తైలవాహక నౌకకు అగ్నిప్రమాదం

19 మంది మృతి

లవ్వెరీ (లూసియానా) అక్టోబర్ 21 కార్నేలియన్ తైలవాహక నౌక బాహామీకుకు అంటుకున్న మంటలకు పర్లాన్ద్ టానికి నిన్న రాత్రి అంతా అగ్నిమాపక దళంవారు తీవ్రపోరాటం జరిపి మంటల కార్చగలిగారు నేటికి కూడా ఒక స్త్రీతో పాటు 19 మంది జాడ తెలియరాలేదు

నిన్న ఈ నౌక ఇటలీకి పయాణంలో మిసిసిపీ నదిలో బొగ్గుమంచులో కొన్ని నౌకలను ఢీకొనటంతో ఈ ప్రమాదం సంభవించింది.

అలాపురం కాలేజీ విద్యార్థుల సమ్మె

అమలాపురం, అక్టోబర్ 22 నిన్న విద్యాలయ ఉపాధ్యాయులు అనేకులు విద్యార్థుల సమ్మెకొరకు పనిచేస్తూ వున్నారు నిరాహారదీక్ష కూడా సాగిస్తున్న వారి ఆరోగ్య పరిస్థితి అందోళన కలిగిస్తున్నది

జగన్నాథ వెంకటరమణరావును ఆతని తండ్రి కర్రుకెప్ప గతరాత్రి ఇంటికి తీసుకెళ్లారు లక్ష్యం నిర్దేశించనందున కార్యవర్గం సంఘం గతరాత్రే రద్దయిందని శ్రీ కె సూర్యనారాయణ ప్రకటించారు స్వ వి

వాతావరణం

మద్రాస్, అక్టోబర్ 22: రానున్న 24 గంటలలో పెల్లూరు జిల్లాలోను, మద్రాస్ రాష్ట్రంలోని కోస్తా జిల్లాలలోను ఆకస్మికంగా భారీవర్షము పడగలదని మద్రాస్‌లో తుఫాన్ హెచ్చరిక జారీ అయింది

ఏమంటోపాటున భూటాన్ ఆక్రమణకు చైనా ఎత్తుగడ

దాడి ఉద్దేశంలేదని ఒకవంక హామీ: మరొకవంక అదనపు సేనల సమీకరణ

హాంకాంగ్, అక్టోబర్ 22

"భూటాన్‌పై దండయాత్రచేసే ఉద్దేశంలేదు సరిగ, అలా చేస్తామని వెదరింపులు కూడా ఎన్నటికీ చేయం' అని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నిన్నరాత్రి అన్నట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది

కమ్యూనిస్టు చైనా ప్రభుదాన్ని ఎగుమ్మ కోందుకు వీలుగా సరిహద్దు రక్షణను బలపర్చడానికి భారతసేనలను కానివ్వకలసిందని, భారత ప్రభుత్వం భూటాన్‌ను కోరినట్లు తెలుపబడిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ అయన ఈ సంగతి చెప్పారట

"సరిహద్దు ప్రస్తుతం చైనాభారత సేనల సంఘర్షణకు కేంద్రం భారత ప్రభుత్వమే బాధ్యులు చైనా భూభాగాన్ని ఆక్రమించడమేగాక, శాంతియుత సంప్రతింపులకుకూడా ఒప్పుకోక పెద్దపెట్టున చైనా సరిహద్దు రక్షకులపై దాడులు ప్రారంభించి చైనా ఆత్మరక్షణకోసం ఇలా పోరాటం చేయవలసినప్పే, ఇందువల్ల మిత్రరాజ్యమైన భూటాన్‌కు ప్రమాదం ఉందని చెప్పడం శుద్ధ అబద్ధం" అని ఆ ప్రతినిధి చెప్పారు

ఇలా చైనా రాయబారులు ఒకవంక భూటాన్‌కోరినట్లు హామీ ఇస్తూనే మరొకవంక, భూటాన్ తూర్పున సరిహద్దున సైనికబలాలను పెంచాలనిస్తున్నారు భూటాన్ ప్రభుత్వం, తమ ఉత్తర సరిహద్దుల రక్షణకు సైన్యాలను పంపవలసిందిగా భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించ

తమిళేతర ప్రసారాలుమానాలట

మద్రాసు ఆకాశవాణిముందు ప్రదర్శనం

మద్రాస్, అక్టోబర్ 21 తెలుగు, కన్నడము, మలయాళము కార్యక్రమాలను ప్రసారము చేస్తున్నందుకు అనుమతిగా విన్న 'సంతమిళార్' పార్టీ కాండోంలోని ఆకాశవాణి కేంద్రము ముందు ప్రదర్శనము చేశారు కాయుపేటనుండి ఊరేగింపుగా వచ్చి ప్రదర్శకులు రేడియో కేంద్రము ఎదుట కొంతసేపు నినాదాలు చేశారు

ఆ తరువాత ప్రదర్శకుల ప్రతినిధి డైరెక్టరును కలుసుకొని తెలుగు కన్నడము, మళయాళంలో ప్రసారాలను విరమించాలని, కేంద్రమువారు ఆకాశవాణి బదులు వనాలి అని వాడాలని కోరుతూ ఒక విజ్ఞప్తిని సమర్పించారు

రిజిస్టర్డు చిత్రకూట కొండ మూలికను, 11-11-62 పూర్ణిమవాడు పాల పాయసం (కీరం)తో తినికుంటేఉబ్బసంగొన్నువదేశం, దగ్గు,వూపిరాడకపోవటం మొదలైనవి నివారణ మగును. బాబులు యింగ్లీషులో వ్రాయండి
Manager SHRI MAHATMA NAGA BABA AYURVEDASHRAM P O Chitrakot U P

వ్యాపారము

అమెరికన్ అనలైన బ్యూబ్రికెంట్లు
మినరల్ (వైట్) అయిల్
పెట్రోలియం జెల్లీ,
అముదమునకు బదులు
వితరణులకు అప్పన్ & కంపెనీ, 92,కొన్నూరు హైరోడ్,మద్రాసు 23
-బ్యూబ్రికేటింగ్ అయిల్ కంపెనీ ఆఫ్ ఇండియా వారి డిస్ట్రిబ్యూటర్లు-

ఆంధ్రా యూనివర్శిటీ - వాల్తేరు

కండరు నోటీసు

No AA 1/3204/61/15-10-62

ఆంధ్ర యూనివర్శిటీ ఆవరణలో ప్రొఫెసర్ గృహములకు ఎలెక్ట్రికల్ పనులు ఏర్పరచుట పనికై సీల్డు టెండర్లు రిజిస్టార్, ఆంధ్ర యూనివర్శిటీ వాల్తేరు వారిచేత లేదీ 31-10-62 పూటి 4 గంటలవరకు కోరబడుచున్నది షెడ్యూల్సు మరియు స్పెసిఫికేషన్ల ఖరీదు క్రిందటూ, 4/- చెల్లించి దరఖాస్తుచేసి, రిజిస్ట్రారు వద్దనుండి పొందవచ్చును
(జి వి ఎస్ ఎల్ నరసింహం)
అసిస్టెంటు రిజిస్ట్రార్ (అకౌంట్సు)
వాల్తేరు, 15-10-62

ది సిటీ సివిల్ కోర్టు మద్రాసులో

(1 st Asst Judge)
1-A No 1132 of 62
In O S. No 263 of 1958

వాది/పిటిషనర్లు వారిళ్ళ సుబ్బమ్మ (గతించినది) (వారసులు) బి యజ్ఞనారాయణయ్య (మదరాసు హైకోర్టు ఉత్తరువుల మేరకు (చర్యలు జరుపుటకు) ప్రతివాదులు/రెస్పాండెంట్లు 1 కె జయరామారావు, 2 హరనాథ్, 3. రోహిణి, 4 ఆర్ సుబ్రహ్మణ్యఅయ్యర్, No 2, వర్కాలకొట్టైవీధి,కొండితోపు,మదరాసు

పై 1 to 3 వ ప్రతివాదులైన కె జయరామారావు, హరనాథ్, రోహిణి లకు ఇందుమూలమున తెలియజేయునదేమనగా, 27-2-1961 లేదీన కాబడిన పై నెంబరు డిక్రీలోని 3 వ షేడ్యూలు పత్రముల ప్రకారము 7-1-1958 నుండి 1-4-1962 వరకు వారికి చెందవలసిన Mepse-Profits మొత్తమును నిర్ణయించి final decree పాసు చేయుట నిమిత్తం పై పిటిషన్ దాఖలు చేయబడినది మీకు నోటీసులు జారీచేయు నిమిత్తము 30-10-62 కి వాయిదా వేయబడినది

కావున మీరు స్వయముగానైనా, అడ్వకేటుమూలముగానైనా 30-10-62 లేదీన పగలు 11 గంటలకు ముదరాసు సిటీ సివిల్ కోర్టు 1 వ అసిస్టెంటు జడ్జిగారి సమక్షమునకు హాజరై పదరు పిటిషన్‌కు మీకుగల ఆక్షేపణలను తెలుపుతూ వలయును అట్లు మీరు చేయని పక్షమున పదరు పెటిషన్ మీరు లేకయే Exparte గా తీర్పునంగావింపబడును

C Vedagiri Ramasastry,
వాదిఅడ్వొకేటు, AdvocatesAssociation, High Court, Madras-1

తూర్పు & ఆగ్నేయ రైల్వేలు

దీపావళి మరియు క్రిస్టమస్ సెలవులలో కన్‌సెషన్ రిటర్ను టిక్కెట్లు

కాబోవు దీపావళి మరియు క్రిస్టమస్ సెలవులలో 240 కిలోమీటర్ల ఆ పైగా ప్రయాణము చేయువారికి I, II, III తరగతులలో 1½ చొప్పున కాస్తూపోగా కన్‌సెషన్ రిటర్ను టిక్కెట్టులు యివ్వబడును అయితే 240 కిలోమీటర్లకు తక్కువగల స్టేషనుకు రాను పోను రెండు టిక్కెట్లు కొనినచో ఆ దూరము 240 కిలోమీటర్లకు ఎక్కువైన యీ పద్ధతి అమలులోనుండును ఈ టిక్కెట్లు దీపావళికి ఇప్పటినుండి 30-10-62 వరకు, క్రిస్టమస్‌కు 15-12-62 నుండి 5-1-63 వరకు యివ్వబడును ఈ టిక్కెట్లు యిచ్చిన జాబితార్థరాత్రి లేదా అడ్వాన్సు బుకింగు టిక్కెట్టు అయినచో ప్రయాణం చేయుజాబితా అర్ధరాత్రినుండి 15 రోజులలోగా తిరుగు ప్రయాణము పూర్తి చేయవలెను వెళ్ళివచ్చుటమాత్రమే ప్రయాణీకులు మధ్యలో ఆగుటకు వీలుగలదు

తిరుగుప్రయాణమునకు సంబంధించిన టిక్కెట్టు పై సిరాతోగాని పెన్సిలుతోగాని ప్రయాణీకుడు స్వయముగా లేక గెటుపబ్బగల టిక్కెట్టు కలెక్టరు లేక బుకింగు క్లర్కుకి పద్ధతి తిరుగుప్రయాణము చేయునప్పుడు రేదీ వేయించవలెను. ఈ విధముగా చేయకుండా తిరుగుప్రయాణము చేసిన ప్రయాణీకుడు టిక్కెట్టులేనట్టు గుర్తించబడి అతనివద్ద పూర్తి ఛార్జీ తీసుకోబడును

వివరములు స్టేషన్లు, సిటీ బుకింగు ఆఫీసులు మరియు కలకత్తాలోగల తూర్పు మరియు ఆగ్నేయ రైల్వేల చీఫ్ కమర్షియల్ మేనేజరు వెండెంటులు ఆఫీసుల నుండి పొందవచ్చును

చీఫ్ కమర్షియల్ మేనేజరు వెండెంటు తూర్పు రైల్వే. | చీఫ్ కమర్షియల్ మేనేజరు వెండెంటు, ఆగ్నేయ రైల్వే

క్రీడారంగం

భారత ఎథెటిక్ జట్టుకు బల్కార్ సింగ్ నాయకత్వం

నాగభూషణం, సత్యనారాయణలకుస్థానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 21 ఢిల్లీ 2అక్టోబర్ 25), తోకియోలో (అక్టోబర్ (9) జలంధర్‌లలో భారత్ - పశ్చిమ జర్మనీలకు జరిగే మొదటి మూడు ఎథెటిక్ టెస్ట్ పోటీలకు 27 మంది సభ్యులకల భారతజట్టు ఎన్నికైనది డిస్కస్ త్రోలో ఉద్దండుడైన శ్రీ బల్కార్ సింగ్ భారతజట్టు నాయకుడిగా ఎన్నికైనారు ఆంధ్ర ప్రముఖులు శ్రీ నాగభూషణం (200 మీటర్ల పరుగు), శ్రీ బి సత్యనారాయణ (లాంగ్ జంప్) భారతజట్టులో కలరు

కలకత్తా, మద్రాసు, హైదరాబాద్, బొంబాయిలలో జరిగే పోటీలకు భారతజట్టు తిదవంతిరం ప్రకటించబడుతుంది

మొదటి టెస్టులో పై 27 మంది భారతీయులు కాక, ఢిల్లీలోని 18 మంది ఎథెట్‌లు కూడా పాల్గొంటారు

భారతజట్టుకు జార్జ్ ఒటో పెల్జర్ శిక్షకునిగా వ్యవహరిస్తారు జర్మనీ జట్టు అక్టోబర్ 28 వ తేదీ ఉదయం ఢిల్లీ చేరనున్నది

ఎమ్. ఆర్. సి. కి డి. సి. ఎమ్. ట్రోఫి

ఢిల్లీ ఫుట్‌బాల్ ఫైనల్: బొంబాయిజట్టు ఓటమి

న్యూఢిల్లీ, అక్టోబరు 21:

నేడిక్కడ ఢిల్లీ కార్ల్ మిల్ ఫుట్‌బాల్ టోర్నమెంటు ఫైనలులో బి ఎల్ ఎస్ టీము ముద్రాసు రెజిమెంటల్ సెంటర్, బొంబాయిజట్టు మహర్‌లాల్ గ్రూప్‌ను ఒకేఒక గోలుతో ఓడించింది

ఈ పోటీ ఏమీ రసవత్తరంగా సాగలేదు 15,000 మంది ప్రేక్షకులు 70 నిమిషాలపాటు విసుగు అనుభవించి పోటీ అయిపోయినందుకు ఊరటపడుతూ నిష్క్రమించారు! రెండు టీముల రక్షణ శ్రేణిమాత్రం కొంత ప్రతిభ ప్రదర్శించినవి

మైసూర్ మహిళలకు తిరిగి హాకీ ట్రోఫి

మద్రాసుపై గెలుపు

జయపూర్, అక్టోబరు 21:

నేడిక్కడ 16 వ జాతీయ స్త్రీల హాకీ ఛాంపియన్‌షిప్ పై పోటీలో మద్రాసును మైసూర్ 4-0 గోలుతో ఓడించి వేసింది

పోటీ అద్వంతం దేపూలు కొంతంగా సాగింది.

క్రితం సంవత్సరం కూడా పై పోటీలలో ఈ రెండుజట్లే పోటీ చెయ్యడం, మైసూర్ గెలుపొందడం జరిగింది

నేటి పై పోటీలలో మద్రాసు ఢిల్లీ 2 0 గోలుతోను, మైసూర్ మధ్యప్రదేశ్‌ను కూడా అదే పోకారతోను ఓడించినవి.

హైదరాబాద్ క్రికెట్ పోటీ విశేషాలు

హైదరాబాదు, అక్టోబరు 21 — అపోసియేషన్ సిమెంట్ కంపెనీ చిదంబరం ఎలెవన్ జట్టుకు ఫతేమైదానంలో జరుగుతున్న మొదటి - ఉడ్‌హౌస్ క్రికెట్ టోర్నమెంటు ఫైనలులో నేడు రెండవరోజు-బ్యాటింగ్ మందకొడిగా సాగింది కాని చిదంబరం టీము ఆటగాడు శ్రీ అబ్బాస్ అలీబేగ్ శతకమొక్క స్కోరు కట్టి రేటి బంతి కొట్టి ఆటకు కొంత ఉత్సాహం తెచ్చారు

నిన్న మీడియమ్ ఫాస్ట్ బౌలర్‌లుగా కూడ్రిమే కన్పించిన పస్ట్ ఇండియన్ ఫాస్ట్ బౌలర్‌లో ఒకరైన శ్రీ కింగ్ 58 పరుగులకు వాలుగు వికెట్లు పడగొట్టారు శ్రీ గిల్ క్రిస్ట్, కండరం కొప్పిపట్టినందువల్ల నేడు బాల్ చెయ్యలేదు

నేటి పాయంకాలానికి స్కోరు వివరమిది:

ఏ సి సి : మొదటి ఇన్నింగ్స్ 278
వి శేఖర్ 55, బాంబే 28 మంత్రి 1, దేశాయ్ 0, మ్యూబర్ (నాట్‌కౌటు) 0, ఎక్స్‌ట్రాలు 15, గిల్ క్రిస్ట్ 40 కి బదులెట్, కింగ్ 58 పరుగులకు వాలుగువికెట్లు పడగొట్టారు)

చిదంబరం ఎలెవన్ మొదటిఇన్నింగ్స్ మూడువికెట్లకు 148

ఏ ఎల్ అప్పే 17, పాల్వి 18, పేర్రమహమ్మద్ 46, అబ్బాస్ అలీబేగ్ నాట్‌కౌటు 55, మంత్రేర్ నాట్‌కౌటు 15, ఎక్స్‌ట్రాలు రెండు)

చిదంబరం జట్టు పురోగతి

హైదరాబాద్, అక్టోబరు 22 — కొయిస్ ఉడ్‌హౌస్ క్రికెట్ టోర్నమెంటు ఫైనల్ మూడవరోజు మధ్యాహ్న భోజన విరామ సమయానికి చిదంబరం ఎలెవన్ టీమ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఎనిమిది వికెట్లకు 240 పరుగులు గావించింది. ఏ సి సి టీమ్ మొదటి ఇన్నింగ్స్‌ను 278 పరుగులకు ముగించింది

మార్కెట్ ధరలు

హైదరాబాద్, అక్టోబర్ 22:
(శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.

1	నవ్వుబియ్యం	63/80
2	దొడ్డుబియ్యం	47/52
3	అక్కులుబియ్యం	54 50/59
4	వరిబరు 19 బియ్యం	52/59
5	గొట్టిబియ్యం	45 50/46 50
6	నెం 24 బియ్యం	67/68
7	ఎన్ కె. కె బియ్యం	64/65
8	కుమ్మ బియ్యం	60/61
9	కె. 12 బియ్యం	63/64
10	ఢిల్లీ భోగాలు బియ్యం	61 00
11	తెల్ల జొన్నలు	46/56
12	దాస్తి జొన్నలు	38/47
13	పచ్చ జొన్నలు	34 50/36 50
14	పసుపు	175/180
15	కందులు	62/66
16	ఎర్ర కందులు	58/60
17	పెసలు	45/50 50
18	మినుములు	63/72 00
19	లంకలు	
20	శనగలు	49/52
21	ఉలవలు	31 00/32 00
22	బెల్లము	60/64
23	మిర్చి	280/330
24	చింతపండు	83/115
25	ఉల్లిగడ్డ	13/22
26	గోధుమలు	62/70
27	ఎర్ర గోధుమలు	
28	కుక్క గోధుమలు	63/64
29	కుసుమలు	70/72
30	నువ్వులు	105/113
31	ఇరాకి పలుకు చిన్నవి	65/80
32	ఇరాకి నవ్వు పెద్దది	106/107
33.	ఆముదాలు	58/60
34	పత్తి గింజలు	38 00/39
35	మానె	18 25
36	పెద్ద కందిపప్పు	82/85
37	చిన్న కందిపప్పు	78/80
38	పెసరపప్పు	103/105
39	శనగ పప్పు	65/68
40	పీర శనగ పప్పు	56/62
41	మినపప్పు	75/77
42	లంక పప్పు	52/55
43	ధనియాలు	57/61
44	ఇలాకాయ	33/60

బంగారు మార్కెట్

హైదరాబాద్, అక్టోబర్ 22: సముద్రాల రాములుగారి చంద్రయ్య వెండి బంగారు వర్తకులు, సిద్ధి యూనాబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890

1	బంగారం	123 50
2	ఆరోజు చివరి	123 75
3	నవరసం	98 00
4.	వెండి 100 తులాలు	218 00
5	వెండి చిల్లర తులం	2.25

మద్రాసు

మద్రాసు, అక్టోబర్ 22:

నవరసం (8 గ్రాములు)	రు. 97 00
మైసూరు బంగారం (10 గ్రాములు)	రు. 124 50
మూసా బంగారం (10 గ్రాములు)	రు. 122 75
వెండి దిమ్మెలు రేటి (1 కిలో గ్రాం)	రు. 226 50
వెండి చిల్లర ధర 10 గ్రాములు	రు. 2 30

చెక్కర

100 కి. గ్రాములు బస్తా రు.
పాలి 108-06టు108-31

లక్నో, అక్టో 21 విధుల కొరత వల్ల రాష్ట్ర తృతీయ ప్రణాళికను తిదనుగుణంగా పదరించటానికి యు పి మంత్రి మండలి నిర్ణయించినట్లు తెలుస్తున్నది

మద్రాసులో రాజాజీ హాలులో మలయా ప్రధాని శ్రీ రహమాన్ గౌరవార్థం ఆదివారం రాత్రి జరిగిన విందులో శ్రీమతి రహమాన్ శ్రీమతి సంబందం (మలయామంత్రి పతిమణి) శ్రీమతి బషీర్ అహమ్మద్ సమాలోచనలు జరుపుకుంటున్న దృశ్యం

నెల్లూరులో భారీ వర్షాలు

పట్టణంలో ఫ్లూ వ్యాధి

నెల్లూరు, అక్టోబరు 21 నెల్లూరులో అక్టోబరు 18 నుంచి భారీగా వరదలు పరుగు ప్రవంగవ పల్లపు పొంగాలలో పొలాలలోకు నీరు నిలిచింది నుడికెలలో నడకనీరు వెయ్యి కుటుంబాలకు చిక్కులు పంధించింది

నెల్లూరు - మద్రాసు రోడ్డు వెంట రాకపోకలకు అంతరాయం ఏర్పడింది నుల్లేరువదికి వరద వచ్చినందుగున, ఆర్కాటు నెల్లూరు గండు పడినందున ఈ అటంకం ఏర్పడింది

నెల్లూరు పట్టణంలో ఫ్లూ వ్యాధి కూడా ప్రబలింది

విజయవాడ

విజయవాడ, అక్టోబరు 2 పట్టణ కాంగ్రెస్ సంఘం ఆధ్వర్యాన శేడిక్కడ గాంధి జయంతి వారోత్సవాలు ప్రారంభమయ్యాయి ఉదయం 8 గంటలకు పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో ప్రభాతభేరీ జరిగింది బాలాజీ పూజా మందిరంలో శ్రీ మరుపిళ్ల చిట్టి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, తదనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. గాంధీజయంతి వారోత్సవాలను అత్యంత వైభవంగా జరుపడానికి ఆహ్వాన సంఘాధ్యక్షులుగా శ్రీ మరుపిళ్ల చిట్టిని ఎన్నుకున్నారు శ్రీ చిట్టి కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో గాంధీ ఆశయాలను వివరించి, కాంగ్రెస్ సంస్థను పటిష్టం చేసికోవలసిన అవసరాన్ని తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా పౌనిక మానవ సంతోషాయ గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ సర్వోదయ సాహిత్య ప్రచార సమితి ఏర్పాటుచేసిన సర్వోదయ సాహిత్య ప్రదర్శనను కరణం శ్రీ సంధ్యాల పాపయ్యశాస్త్రి ప్రారంభించారు

సభకు శ్రీ ఎన్ వి శేషయ్య అధ్యక్షత వహించారు కరణం శ్రీ, గోరా, శ్రీ పోతూరి కాశీభూషణం ప్రభృతులు మాటాడారు గాంధీ నిర్మాణకరణము, తెలుగు ఇంగ్లీషు భాషలలో సర్వోదయ సాహిత్యంగల పుస్తకాల ప్రదర్శింపబడినవి

కడప

ఉదయం 9 గంటలకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ మంత్రి శ్రీ కోటిరెడ్డి అధ్యక్షతన కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి జిల్లాలోని యితర ప్రాంతాలనుండి కూడా కార్యకర్తలు హాజరయినారు గాంధీ చిత్రపటాలకు కర్పూర హారతు లిచ్చి, పిల్లలకు తినుబండారాలు పంచిపెట్టారు గాంధీజీవితచరిత్రను తెలియబరుస్తూ, వారి ఆశయాలను వివరించాలని ప్రజలకోరతూ శ్రీయుతులు కోటిరెడ్డి, పంచాల్ల వంకట సుబ్బారెడ్డి (యువజనకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి), జాగిరెడ్డి సుబ్బారెడ్డి (జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి) రంతూ గోపాల్, బి పుల్లారెడ్డి, పెట్లు శేషులు మొదలైనవారు ఉపన్యసించారు సాయంత్రం 2 గంటల నుండి జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జాగిరెడ్డి సుబ్బారెడ్డి, పెట్లు శేషులు పాదయాత్ర ప్రారంభించి హరిజనవాడలో గాంధీ ఆశయాలను, కాంగ్రెసు సిద్ధాంతాలను ప్రచారము చేశారు.

రాష్ట్రవార్తలు

బందరు

పట్టణ, మండల,యువజనకాంగ్రెస్ సంఘాలవారు సంయుక్తంగా గాంధీ జయంత్యుత్సవాలు జరిపారు ఉదయం కాంగ్రెసు కార్యాలయంలో ప్రార్థన, సూత్రయజ్ఞం, హరిజన సంకీర్తన, పూజ జరిపారు మధ్యాహ్నం ఊరేగింపు జరిగింది ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కొల్లాక్కారావు ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేశారు 10 వ తేదీవరకు గాంధీజయంత్యుత్సవాలు జరుపుటకు, పేటలో రోజువారీగా బహిరంగసభలు జరుపుటకు నిర్ణయించారు 7, 9, 10 తేదీలసభలలో వరుసగా మంత్రులు శ్రీ బి వి సుబ్రమణ్యం, శ్రీ అప్పారావు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొట్టిపాటి బ్రహ్మయ్య పాల్గొంటారు.

మున్సిపల్ కమీషనరు శ్రీ మీరా అప్పారావు చేత జాతీయపతాకోత్సవాన్ని నిర్వహించారు ఉదయం పాఠశాలల బాలికలతో ఊరేగింపు జరిపారు సాయంత్రం హైస్కూలులో కలెక్టరు శ్రీ ఎస్ ఎ కరీం అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది

గుంతకల్లు

లోకకార్యక్షేత్ర భారత సేవక సమాజ్ ఆధ్వర్యాన గాంధి జన్మదినోత్సవం వైభవంగా జరిగింది ఉదయం ప్రభాతభేరీలో కార్యక్రమం ప్రారంభమైంది లోకకార్యక్షేత్ర ఆధ్వర్యాన పడమటిపల్లి ప్రాథమిక పాఠశాలయందు డా॥ ఎస్ గంగాధర్ అధ్యక్షత భారత సేవక సమాజ్ సహాయకులు పతాకాన్ని ఎగురవేశారు తరువాత శ్రీ వీరరాఘవన్ అధ్యక్షతన జరిగిన సభలో మహాత్ముని జీవితవిశేషాలను గూర్చి పలువురు ప్రసంగించారు గాంధీకి ప్రియతమమైన భజనలను హిందీ విద్యార్థులు పాడారు సూర్యయజ్ఞంలో చాలామంది పాల్గొన్నారు సాయంత్రము గాంధి, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ గార్ల ఛాయాపటాలను మోటారు బండిలో చక్కగా అలంకరించి, వాద్య పురస్సరంగా పురవీధులనుండి ఊరేగించారు (స్వ వి)

కర్నూలు

మహాత్మాగాంధీ విగ్రహారాధన అనంతరం శ్రీ ఎస్ రాములింగయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు తర్వాత శ్రీ పొలాది రామయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగినది శ్రీయుతులు పొలాది రామయ్య, వి గిడ్డయ్య, అబ్దుల్ గని ఖాన్, కె రంగయ్య ఆచారి, ఎస్ రాజలింగయ్య, సీద్దాపురం సత్యనారాయణ, శ్రీమతి పి రామానుజమ్మగారు మాట్లాడుతూ, మహాత్ముని నిర్మాణ కార్యక్రమాలు, సిద్ధాంతాలు ఆమలుపరచడం వల్ల మాత్రమే ఆయన ఆశయము శాంతి కల్గుతుందని చెప్పారు తర్వాత మంత్రి శ్రీ పళ్ళంరాజా మరణానికి సంతాపం తెల్పుతూ, వారి ఆత్మశాంతికి దైవ ప్రార్థనలు చేశారు

శ్రీ ఎం సుబ్రహ్మణ్యం భాగవతార్ చే మహాత్మాగాంధీజీ హరికథా కాలక్షేపము జరుపబడినది శ్రీ పి డి. సత్యనారాయణ రావు వందనసమర్పణ చేశారు

అమెరికాలో కామన్వెల్త్ దుస్తుల ప్రదర్శనం

వాషింగ్టన్, అక్టోబరు 11 నేడు అమెరికా దేశీయాంగశాఖ ఆడిటోరియమ్‌లో జరిగిన కామన్వెల్త్ దుస్తుల ప్రదర్శనంలో కామన్వెల్త్ రాయబారుల భార్యలు పాల్గొన్నారు.

గుంటూరుజిల్లా పరిషత్తులో కొత్త పనులు నిర్వహణ

ప్రభుత్వ ఉత్తరువులను కాదన్నందుకు సర్వసభ్య సమావేశంలో విమర్శలు

గుంటూరు, అక్టోబరు 18 గుంటూరు జిల్లా పరిషత్తు వారిని కొత్త పనులు చేపటకద్దని 1961 అక్టోబరులో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరవు చేసింది అయినప్పటికి 1962 మార్చి వరకు బడ్జెట్టు నుండి కూడా లేకపోయినా అనేక పనులు చేయించారని, ఇది ప్రభుత్వం ఉత్తరవులను నిర్లక్ష్యం చేయడమేనని పరిషత్తు సాధారణ సమావేశంలో కొందరు సభ్యులు విమర్శించారు కంట్రాక్టర్లతో చేయించినపనికి చివరి బిల్లు చెల్లింపవలసిన బాధ్యత జిల్లా పరిషత్తు మీద వున్నప్పుడు, ఈ పనుల విషయంలో ఆ బాధ్యతను ఎలా నిర్వహిస్తారని కొందరుసభ్యులు ప్రశ్నించారు

జిల్లా పరిషత్తు భవనంలో చైయిర్మన్ శ్రీ కె కాశీలీలా పాటిల్ అధ్యక్షతను జరిగిన పరిషత్తు సమావేశంలో తీవ్రంగాజరిగిన చర్చలలో శ్రీయుతులు వి నిగళి సత్యనారాయణ, పుత్తుంబాక శ్రీకాములు, చింపయ్య, కసుపరి నాగయ్య, శ్రీ కృష్ణ కాసు బంగళిరెడ్డి, బొజ్జా ఆదినారాయణ ముస్తఫా, టి ఎస్ రామారావు ప్రభృతులు పాల్గొన్నారు ఆరు నెలలకొకు పరిషత్తు సమావేశాలు ఎందుకు జరపలేదని కొందరు ప్రశ్నించారు జిల్లా కలక్టరు శ్రీ రామణ పరూర్, తదితర అధికారులుకూడా సమావేశానికి హాజరైనారు

మొదటి అరగంట ప్రశ్నోత్తరాలతో జరిగింది కొందరు సభ్యులు తమ ప్రశ్నలు చేర్చలేదని, మరికొందరు సభ్యులు తమ ప్రశ్నలకు సమాధానాలు ఎంతోస్పష్టీకరంగా లేవని అన్నారు

ఒక పంచాయతీ సమితికి ఎగువుల పంపకం తీసివేసి, మరొకచోటనుంచి తీసుకోవాలని స్థాయీసంఘం చేసిన నిర్ణయం పురవాలో చదువు పంపాలని శ్రీ పన్నప్పనేని వెంకట్రావు ఒక తీర్మానం ప్రతిపాదించగా, దానిపై చర్చకు అధ్యక్షులు అంగీకరించలేదు

తర్వాత వివిధశాఖల సమీక్షా నివేదికలు చర్చకువచ్చాయి ఈ చర్చలో కొండ పరిస్థితి, కటేరి పరిశ్రమలస్థాపన మద్యనిషేధ పను వ్యయాలపై తీవ్రంగా చర్చలు జరిగాయి (స్వ. వి)

ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల ప్రవర్తన

ముఖ్యమంత్రికి విజ్ఞాపనలు

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, అక్టోబరు 21: ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులు గత బుధవారంరాత్రి యూనివర్శిటీ కంట్రాక్టరు కుమారునిమీద దాడి తీసుకొనడానికి గాను లారీలను, స్కూటర్లను తగలబెట్టి చేసిన అల్లరుల విషయంలో చట్ట రీత్యా జరగవలసినదంతా జరుగుతుందని ఈ విషయమై తివదద కు వచ్చిన రాయబార వరానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హామీనిచ్చారు

విశాఖపట్టణం రేటుపేయర్సు తరపున అధ్యక్షుడు శ్రీ వి అనంతరావు, కార్మికుల తరపున శ్రీ టి ఎస్ ఎస్ రాజు ముఖ్యమంత్రివద్దకు రాయబారంవెళ్లి విద్యార్థుల అల్లరినిగురించి బహిరంగ విచారణ జరపాలని కోరారు.

బుధవారంరాత్రి జరిగిన సంఘటనలలో 18 మంది విద్యార్థులను పోలీసులు తమ అదుపులోకి తీసుకొని వదలివేయడం స్థానికులకు ఆందోళన,భయం కలిగించింది

విన్న నేడు జరిగిన సిండికేటు సమావేశంలో కొందరు సభ్యులు ఈ సంఘటనలనుగురించి వైస్ - ఛాన్సలరుతో సమాచారం అడిగారని, తనకు పూర్తి నివేదిక రావాలంద వైస్ - ఛాన్సలరు సమగ్రమైన వివరాలు సిండికేటుకు చెప్పలేకపోయారని తెలుస్తున్నది

కొందరు శాసనసభ్యులు, ప్రొఫెసర్లు నేడు ముఖ్యమంత్రిని కలుసుకున్నప్పుడు కూడా ఈ సంఘటనల ప్రభావాన్నిచ్చిందట విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యాన్ని గురించి వీరలో కొందరు తమ ఆందోళనను ముఖ్యమంత్రికి వ్యక్తం చేశారటకూడా

ఎలిజబెత్‌విల్లి, అక్టోబరు 12:— శ్రీ ఆల్బర్ట్ కాలోంజీ కాంగోకాంగ్రెస్ ప్రభుత్వపు కప్టడీనుంచి పరారీయయిన మీదట కేడిక్కడపు చేరినట్లు కటాంగా ప్రతినిధి ప్రకటించారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1-50; సా: 7; ఆంగ్లంలో వార్తలు: ఉ: 8; మ: 1-30, సా: 6; రా: 9]

బుధవారం, అక్టోబరు 24

హైదరాబాద్ (ఎ)

(405 4 మీటర్లు)

6-30 సుప్రభాత 6-35 భక్తి రంజని రాష్ట్రీయోద్యమం 6-55 కార్యక్రమ వివరణ 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే) 7-30 హిందూస్థానీ సంగీత శిక్షణ 7-45 కాస్త్రీయ సంగీత 8-15 సంగీత సమ్మేళన (వెంకటగిరి నుండి రిలే) 9-15 లలితసంగీతం: ఎమ్. వి కాకరాజు 9-30 సంగీత సమ్మేళన (హైదరాబాద్ నుండి రిలే) 11-00 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

ఉ॥ 6-45 సుంకరీ గానం, 6-50 తుది పాడలి గరీ, 7-00 వాద్య సంగీతం, 7-15 నేటి కార్యక్రమ వివరణ, 7-15 త బా. 7-30 జి ఎస్ బాలసుబ్రహ్మణ్యం, 8-00 సుమధుర గీతం, 7-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 పెణలగం (తిరుచిరాపల్లి రిలే) 1-30 గానమంజరి, 1-40 హిం. బా. 1-50 వాతావరణ సూచన, 2-00 త బా 2 10 ఉన్నత పాఠశాలలకు, 2 40 ప్రసార సమాప్తి

సా॥ 5-30 ఎస్ రంగనాయకి వీణ, 6-05 ప్రాంతీయ కెయిరికళ్, 6-15 గ్రామస్థులకు (తిరుచిరాపల్లి రిలే) 6-45 పిళ్ళపాడుగల్ దివం (తమిళం) యాత్రకం, 7-00 తిరుచ్చిపలె, 7-15 త బా. 7 30 రాజ్యమ్ నృత్యం (తమిళ) ప్రసంగం, 7-45 వి పలె, 7-50 ఢిల్లీ నుండి రిలే, 8-50 వాద్య సంగీతం, 9-00 నుండి కొండాన్ వి మధురం, 9-30 దాలిక త విశ్వనాథ్: వాదస్వరం (హైదరాబాద్ నుండి రిలే) 11-00 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211 8 60 98 మీటర్లు)

ఉ॥ 6-45 ఎ పలె 7-15 వాద్యగోష్ఠి 7-30 ఎ పలె 8-15 ప్రసార సమాప్తి

(211 8, 49 80 మీటర్లు)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ పలె 1-00 కదంబం 1-40 గీత సుధారి 2-00 సుధుగ గీతం 2-10 ఎ పలె 2 40 ప్రసార సమాప్తి

(211 8, 60 98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ పలె 6 15 వాతావరణ సూచన 6-25 కార్యక్రమ వివరణ 6-30 కదంబం 7-15 విశ్వవిద్యాలయాలకు 7 30 రేడియో సంగీత సమ్మేళన (వెంకటగిరి నుండి రిలే) 9 15 అంగ్ కా క్రమం 9 25 వాద్య సంగీతం 9 40 ఢిల్లీ నుండి రిలే 10 ప పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి

ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే) 12 10 జానపదగేయాలు ప్రయాగ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజము (హైదరాబాద్ నుండి రిలే) 1-30 పయోనీర్ 2 00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6 00 భక్తి ప్రసారము 6-05 ప్రాం వా 6 15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7 30 సంగీత సమ్మేళన

చైనీయుల తరిమివేత, స్థావరాల పునరాక్రమణతథ్యం: నెహ్రూహామీ

భయాందోళన తప్పదని హెచ్చరిక: పోరు దీర్ఘకాలం కొనసాగగలదని సూచన

న్యూఢిల్లీ అక్టోబరు 21:

మంగళకు చొచ్చుకువస్తున్న చైనీయులను తరిమికొట్టి, పోయిన స్థావరాలను తిరిగి సాధించుకొనడం తథ్యం కాబట్టి ఉత్తర సరిహద్దులో ఇప్పటి నష్టాలు గురించి భయపడవలసిన అగత్యం కాని, సంక్షోభం చెందవలసిన అవసరం కాని ఏమాత్రంలేదని భారతప్రధాని శ్రీ నెహ్రూ పార్లమెంటు పి ఎస్ పి సభ్యులు శ్రీ హెచ్ వి కామత్, శ్రీ హేమ్ బారువాలకు నేడు హామీ యిచ్చారు

పి ఎస్ పి నాయకులు ఇరువురు ఈ వుదయం శ్రీ నెహ్రూను కలుసుకొన్నారు

భారత సాయుధ దళాలను కొంతకష్టం పంధించిన మాట నిజమేనని, చైనాతో పోరు బహుశా దీర్ఘకాలం జరుగగలదని శ్రీ నెహ్రూ అభిప్రాయపడుతున్నట్లు వీరు విలేకరులకు తెలియచేశారు

ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోను, లడక్ లోను ప్రస్తుత పరిస్థితి శ్రీ నెహ్రూ వివరించారని, చైనీయులు ఈశాన్యంలో మూడు వైపులను పైకి ప్రవేశించి వచ్చినట్లు తోస్తున్నదన్నారు

భారతీయక్యాలకు భిన్నంకాని పద్ధతులో, మరతులు లేనిపద్ధతులో ఎల్లప్పుడూ యుద్ధానికి సిద్ధంగా వుండవచ్చునని అశోక్ కామత్ బరువాలు అడుగగా భారత్ వివిధదేశాలనుంచి ఆయుధాలను క్రయం చేస్తూ వున్నదని, అందుచేత వేరొక దృష్టితో ఆలోచించవలసిన అగత్యం లేదని శ్రీ నెహ్రూ సమాధానమిచ్చారు

భారతంపై చాలా ముందుగా పెకింగ్ రేడియోవారు ప్రసారాలు చెయ్యడంగురించి ప్రస్తావించగా ఒక సంఘటన జరగకముందే జరిగినట్టు ప్రచారం చెయ్యడం, చెయ్యబోయే పాపాన్ని కప్పిపుచ్చేందుకు భారత్ పైకుండే అభాండాలు వేసి వుంచడం చైనావారికి అచారమే అని శ్రీ నెహ్రూ వ్యాఖ్యానించారు

రక్షణ వ్యయం

రక్షణ కార్యక్రమాలను అధికమొత్తం ప్రత్యేకించడానికి వీలుగా ప్రణాళికలో తగుమార్పులు అవసరమని శ్రీ నెహ్రూ కూడా అభిప్రాయపడినట్లు పి ఎస్ పి నాయకద్వయం తెలియజేసింది

యావన్మంది ప్రజలను ఎట్టి అశాంతికాన్ని ఎదుర్కొనడానికైనా సంసిద్ధం చెయ్యడంలో భారతప్రభుత్వానికి తమ పార్టీ నుంచి సమస్త సహకారం వుండగలదని వారు అభిప్రాయమిచ్చారు

కమ్యూనిస్టుల వైఖరి

సరిహద్దు పరిస్థితిపై కమ్యూనిస్టు పార్టీ ఇటీవల చేసిన తీర్మానాన్ని పి ఎస్ పి నాయకులు శ్రీ నెహ్రూ దృష్టికి తెచ్చి, ఈ విషయమై అఖిలపక్ష సమావేశం అవసరమని సూచించారు

పార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే ఆ తీర్మానాన్ని వివరించ యత్నించారు అయితే ఆయన చెప్పింది ఒక్క అంశం మాత్రమే అని శ్రీ నెహ్రూ బదులు చెప్పినట్టు కామత్, బరువాలు విన్నవించారు

టెంపాగు కూడా

భూటాన్ సమస్య

భూటాన్ పై దాడి ప్రమాదంవున్నదా? అన్న ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ చైనా సేనలు భూటాన్ సరిహద్దుకు 15 మైళ్ల దూరంలో వున్నవని, వాడి ఉద్దేశాలు తెలియవని అన్నారు

లడక్ లో గట్టి చేరానికి ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో చైనా విస్తారంగా సైన్యాన్ని కేంద్రీకరణ జరుపుతున్నట్లు తోస్తున్నదన్నారు

భారతీయక్యాలకు భిన్నంకాని పద్ధతులో, మరతులు లేనిపద్ధతులో ఎల్లప్పుడూ యుద్ధానికి సిద్ధంగా వుండవచ్చునా? అని కామత్ బరువాలు అడుగగా భారత్ వివిధదేశాలనుంచి ఆయుధాలను క్రయం చేస్తూ వున్నదని, అందుచేత వేరొక దృష్టితో ఆలోచించవలసిన అగత్యం లేదని శ్రీ నెహ్రూ సమాధానమిచ్చారు

భారతంపై చాలా ముందుగా పెకింగ్ రేడియోవారు ప్రసారాలు చెయ్యడంగురించి ప్రస్తావించగా ఒక సంఘటన జరగకముందే జరిగినట్టు ప్రచారం చెయ్యడం, చెయ్యబోయే పాపాన్ని కప్పిపుచ్చేందుకు భారత్ పైకుండే అభాండాలు వేసి వుంచడం చైనావారికి అచారమే అని శ్రీ నెహ్రూ వ్యాఖ్యానించారు

రక్షణ వ్యయం

రక్షణ కార్యక్రమాలను అధికమొత్తం ప్రత్యేకించడానికి వీలుగా ప్రణాళికలో తగుమార్పులు అవసరమని శ్రీ నెహ్రూ కూడా అభిప్రాయపడినట్లు పి ఎస్ పి నాయకద్వయం తెలియజేసింది

యావన్మంది ప్రజను ఎట్టి అశాంతికాన్ని ఎదుర్కొనడానికైనా సంసిద్ధం చెయ్యడంలో భారతప్రభుత్వానికి తమ పార్టీ నుంచి సమస్త సహకారం వుండగలదని వారు అభిప్రాయమిచ్చారు

కమ్యూనిస్టుల వైఖరి

సరిహద్దు పరిస్థితిపై కమ్యూనిస్టు పార్టీ ఇటీవల చేసిన తీర్మానాన్ని పి ఎస్ పి నాయకులు శ్రీ నెహ్రూ దృష్టికి తెచ్చి, ఈ విషయమై అఖిలపక్ష సమావేశం అవసరమని సూచించారు

పార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే ఆ తీర్మానాన్ని వివరించ యత్నించారు అయితే ఆయన చెప్పింది ఒక్క అంశం మాత్రమే అని శ్రీ నెహ్రూ బదులు చెప్పినట్టు కామత్, బరువాలు విన్నవించారు

చైనీయుల గెంటివేత

తప్పదని లాల్ బహదూర్ శాస్త్రి హెచ్చరిక

అల్వార్, అక్టోబరు 21 ఎంతకష్టనష్టాలతో గూడుకొన్నట్టి పనిఅయినా చైనా దురాక్రమణపరులను భారతభూభాగంనుంచి వెళ్లగొట్టి, ప్రతి అంగుళం తిరిగి సాధించుకొని తీరుతామని కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు పేర్కొనగలిగారు

భారతసైన్యం పిరోచితంగా సరిహద్దులను కాపాడుకొంటున్నదని, ఇక ముందు కూడా రక్షించుకొంటుందని, ప్రజలుకూడా సైన్యం పరమసే సుశిక్షితులై వుంటే ఇక భీతిపడవలసిన అగత్యమేలేదని ఆయన అన్నారు

ఇచ్చటకు దాదాపు 20 మైళ్ల దూరంలోకల సరిహద్దులో క్రమశిక్షణ సంస్థ శిక్షితుల సుర్దేశించి లాల్ బహదూర్ శాస్త్రి ప్రసంగిస్తూ ప్రజలు త్యాగాలకు సిద్ధమై తమ సహకారాలు అందజేయవలసిన అగత్యం ఉందని పిలుపునిచ్చారు

భారత్ పై చైనా దురాక్రమణ

యు డి ఎఫ్ నిరసన

హైదరాబాదు, అక్టోబరు 21 యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ కార్యవర్గము పార్టీ అధ్యక్షుడు శ్రీ కె వి రాంగారెడ్డి నివాసములో సమావేశమై చైనా గురాక్రమణను తీవ్రముగా నిరసించాగా

ప్రభుత్వానికి సంపూర్ణ సహకారము హామీఇస్తూ, కష్టసమయంలో ప్రభుత్వానికి అండగా నిలబడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానము చేశారు

ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రుల సంఘం ఈ నెల 16 వ తేదీన సమావేశమై చైనా దురాక్రమణదారులనుండి సరిహద్దును రక్షించుటలో భారతప్రభుత్వానికి అండగా నిలబడతామని తీర్మానించారు

రుమేనియా అధ్యక్షుడు శ్రీ దేజ్ గౌరవార్థం ఢిల్లీ పురపాలక సంఘంవారు ఈనెల 18 వ తేదీన దివానీ ఆమ్‌లో పౌరసన్మానసభ జరిపారు ప్రధాని శ్రీ నెహ్రూతోపాటు ఢిల్లీ మేయరు శ్రీ నూరుద్దీన్ అహ్మద్ కూడా ఈ చిత్రంలో వున్నారు

ప్రభుత్వానికిసైన్యాల ప్రజల మద్దతు

చైనా దండయాత్రపై జనరల్ కరియప్ప విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

బెంగుళూర్, అక్టోబరు 22

ఉత్తర సరిహద్దులోని మూడు మూల స్థావరాలపై రెండు రంగాల్లో చైనా దాడిచేసినట్లు పత్రికల్లో వచ్చిన వార్తలపై భారత మాజీ సర్వసైన్యాధిపతి జనరల్ కరియప్ప, ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి ద్వారా ఒక సందేశం పంపుతూ యీ క్లిష్ట సమయంలో దేశంలోని సమస్త శక్తులు సమైక్యంగా నిలబడవలసి ఉన్నదని హెచ్చరించారు శత్రువును మన సరిహద్దులకు దూరంగా ఉంచటంలో భారతదేశంయొక్క సాయుధబలాలు, ప్రజలు ఏకం కావాలన్నారు

"ఈ గడ్డుసమయంలో ప్రభుత్వానికి తోడ్పడటానికి శ్రీమ పురుషులందరు కలిసికట్టుగా కృషి చేయాలని జనరల్ కరియప్ప సూచించారు

బెర్లిన్‌పై చర్చలకు రష్యా సంసిద్ధత

క్రుశ్చేవ్ హామీ: ఒప్పందం కుదరకపోతే శాంతి సంధిసమితికి సమర్పణ

కలోన్, అక్టోబరు 22

అమెరికాలో కాంగ్రెస్ ఎన్నికలు పూర్తిఅయిన తర్వాతనే బెర్లిన్‌ను గురించి అమెరికాతో మంతనాలు కొనసాగించడానికి రష్యా సిద్ధంగా వున్నదని సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ సెప్టెంబరు 18 న బెల్జియం ఆర్థికవేత్త శ్రీ రేమాండ్ పేవీన్‌తో మాట్లాడుతూ అన్నారు

నవంబర్ 6 తో అమెరికాలో ఈ ఎన్నికలు పూర్తి అవుతాయి అతిత్వరితగతి మంతనాలు సాగించుకోవచ్చు అన్న అభిప్రాయాన్ని మాస్కోలో తిన్నకలుసుకున్న ఈ బెల్జియం ఆర్థికవేత్త శ్రీ క్రుశ్చేవ్ వ్యక్తంచేశారు.

శ్రీ క్రుశ్చేవ్‌తో ఈ ఆర్థికవేత్త జరిపినసంభాషణ నేడు ప్రకటింపబడింది ఇందులో శ్రీ క్రుశ్చేవ్ అయనతో ఇంకా ఇట్లా అన్నట్టు పలుడిచేయబడింది "ఈ సమస్యలు చదవటంవల్ల ఫలితం లేకపోతే, అప్పుడు సోవియట్ రష్యా, తూర్పు జర్మనీతో శాంతి ప్రాసుకోబోయే శాంతి సంధిని సమితిముందు వుంచుతుంది అంతేగాక, పాశ్చాత్య రాజ్యాలు పశ్చిమ బెర్లిన్‌లోని తమ సైన్యాలను సమితి అధ్వర్యంలో వుంచడానికి అంగీకరిస్తే, ఆ సైన్యాలు అక్కడ వుండడానికి గూడా రష్యా ఆమోదిస్తుంది అప్పుడు వారు, ఈ ఏర్పాటు ప్రకారం, రష్యా సైన్యాలు గూడా పశ్చిమ బెర్లిన్‌లో నిలవడానికి అంగీకరించాలి

"అప్పుడు గూడా అమెరికా వారు తమ అవసరిక విధానాన్నే అనుసరించేపక్షంలో మేము మితిముందు మా ఒప్పందాన్ని వుంచుతాము అందులో ఈ అంశాలు వుంటాయి

(1) రెండు జర్మన్ రాజ్యాలను గుర్తించడం (2) స్వతంత్ర బెర్లిన్ నిర్మాణం (3) పశ్చిమ బెర్లిన్ నాటో ఉనికిని రద్దుచేయడం (4) పశ్చిమ బెర్లిన్‌కు స్వేచ్ఛగల రవాణాదారులను గురించి హామీలు (5) పశ్చిమ బెర్లిన్ అంతర్జాతీయ వ్యవహారాలలో ఎక్కువ జోక్యం చేసుకోకుండా వుండేందుకు ఏర్పాటు (6) పరిపర్వ పశాలంలో అక్కడ కొన్ని సైన్యాలను వుంచడం

చైనా దురాక్రమణ ధోరణికి నేపాలీ పత్రికల మద్దతు

మలయా సానుభూతి భారత్‌కేనని మలయా ప్రధాని టుంకూ స్పష్టీకరణ

కాట్మాండూ, అక్టోబరు 21: నేపాల్ అధికార వార్తా పత్రికతోపాటు నెపాల్ వార్తా పత్రికలు కొంతకాలంగా భారత సేవలు, చైనా దురాక్రమణదారులమధ్య ఇటీవల జరుగుతున్న కాల్పుల వ్యవహారంగూర్చి భారతదేశం చెప్పే మాటలను పూర్తిగా విడిచిపెట్టి పెకింగ్ ఏమని చెప్తున్నదో ఆ మాటలనే ప్రచురిస్తూ వున్నాయి

సరిహద్దువద్ద జరుగుతున్న ఈ సంఘర్షణ దురదృష్టకరమని ఇది రెండు రాజ్యాలమధ్య యుద్ధరూపాన్ని దాల్చవచ్చునని, ఆసియాలోని ఇతర శాంతియుత రాజ్యాలకు వ్యాపించవచ్చునని మాజీ నేపాల్ ప్రధాని శ్రీ టంకా ప్రసాద్ ఆచార్య నేడు ప్రకటించారు ఈ రెండు దేశాలు తమ సరిహద్దు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకునేలా నిర్బంధం చేయాలని వారు ఇతర ఆసియా రాజ్యాలకు విజ్ఞప్తి చేశారు

సరిహద్దు సంఘర్షణ గురించి గత కొద్ది వారాలుగా మౌనంగా వుంటూ వచ్చిన నేపాల్ రేడియో నేడు ఈ సంఘర్షణ మొదలు పెట్టిన వారు ఎదుటి వారేనని చైనా, భారతదేశాలు పరస్పరం ఆరోపించుకున్నట్టు ప్రచారం చేసింది చైనీయులు పెక్కు భారతస్థావరాలను కైవసం చేసికొన్నట్టు ఆలిండియా రేడియో తెల్పినట్లు ప్రకటించింది

రష్యావార్తా పత్రికలు నేడు కూడా ఈ సంఘర్షణ విషయమై మౌనం దాల్చాయి అదినుంచి రష్యా వార్తా పత్రికలు ఈ విషయాన్ని పట్టించుకోవటంలేదు

మలయా ప్రధానిసానుభూతి

భారతదేశంలో చైనీయులు జరిగిస్తున్న దురాక్రమణ విషయమై తమ సానుభూతి భారతదేశం పక్షాన్నే వున్నదని నేడు మలయా ప్రధాని, శ్రీ టుంకు అబ్దుల్ రెహ్మాన్ కలకత్తాలో వెల్లడిచేశారు ఈ సంఘర్షణ ఆసియాలో శాంతిని భంగపరుస్తుందని తాము ఆశించటంలేదని అది కదలి పోయే మేఘం వంటిదేనని వారన్నారు,

ధర్మాన్ నుండి మద్రాసుకు వెళ్లారు డుంబ విమానశ్రయంలో కొద్ది సేపు ఆగారు

గత 12 ఏళ్ళనుగా మలయాకు కమ్యూనిస్టులతో అనేకచిక్కులు వచ్చి పడ్డాయని కమ్యూనిస్టు పక్షాన్ని న్యాయబద్ధమైన పక్షంగా గుర్తించని రాజ్యాలలో మలయా ఒకటని కమ్యూనిస్టులతో తమ కెటువంటి వ్యవహారాలు లేవని పరాజంగా ఇట్టి సందర్భాలలో తమ సానుభూతి భారత్ పైనే వుంటుందని వారు పత్రికా ప్రతినిధులకు వెల్లడి చేశారు

వారు భారత్‌లో 11 రోజులు పర్యటించనున్నారు వారివెంట భార్య, సోదరి, మలయా తంతి తపాలాశాఖ మంత్రి కూడా వున్నారు

రెండవ బాండుంగ్ సమావేశం ఏర్పాటు కొరకు అవకాశం వున్నదా అని ఒకరు ప్రశ్నించగా ఇప్పుడు అటి సమావేశాన్ని ఏర్పాటు చేయటానికి కారణం కన్పించటంలేదని వారు జవాబిచ్చారు

గాల్‌బ్రైత్ రాక

భారత్‌లోని అమెరికా రాయబారి శ్రీ జె కె గాల్‌బ్రెయిత్ వాషింగ్టన్‌కు వెళ్లేముందు బ్రిటన్‌లో వారం రోజులు వుండటానికి పేసుకున్న కార్యక్రమాన్ని రద్దుచేసుకుని నేడు న్యూఢిల్లీని చేరుకున్నారు

వారితోకూడు, చైనా, భారతసేనల మధ్య జరుగుతున్న పోరాటానికి సంబంధం వున్నదని దౌత్య పరిశీలకులు భావిస్తున్నారు

నిన్న మధ్యాహ్నం లండన్ విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వారు ఈ సంఘర్షణలోని విషాదకరమయిన విషయం మేమంతే విపరీతమైన జవాబా, ఆహారసమస్యలుకల ఈ రెండుదేశాలలో ఏ ఒక్కదానికి భారీఎత్తున ఆయుధ ప్రయోగం జరిపేస్తామను లేక పోవటమేనన్నారు

అరబ్ పత్రికల్లో ప్రముఖ శీర్షికలు

సంయుక్త అరబ్‌రిపబ్లిక్ వార్తా పత్రిక అల్ అహ్రాం నేడు చైనా-భారత్ సరిహద్దు సమరాన్ని గూర్చి పతాకశీర్షికలక్రింద ప్రచురించింది

భారత్, చైనా దేశాలమధ్య ఈ పోరాటం ఆ రెండు దేశాలమధ్య సంపూర్ణయుద్ధం జరిగే దశకు చేరుకుంటున్నదని ఆ వార్తాపత్రిక వ్రాసింది

ఎర్రచందనము టెండరు నోటీసు

కడప పోతు ఫారెస్టు డివిజనుకు సంబంధించిన యీ దిగువ కనబరచిన ఎర్రచందనము నవంబరు 1 వ తేదీన వేలం వేయబడు పాటలో పాల్గొనదలచిన వారు వివరములను జిల్లా ఫారెస్టు ఆఫీసర్, సౌత్ -ద్వారా గాని లేక రేంజి ఆఫీసర్ ద్వారాగాని తెలుసుకొనవచ్చును

షెడ్యూలు

డివిజను పేరు	టెండరులో అమ్మబడు యర్రచందన ప్రమాణం ఒక లాటు		ఇ ఎం డి	టెండరుజరుగు స్థలం	టెండరు తేది
కడప (దక్షిణము)	జపాను క్వాలిటి టన్ పౌ	వాన్ క్వాలిటి టన్ పౌ	రు 6000	కడప	1-11-1962 ను 2 గం.
	39-640	125-595			

మొత్తం 164 టన్నుల 1235 పౌ

పాత ఎర్రచందనము సుమారు 8 టన్నులు

(సం) ఎ సీతారామరావు,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు, కడప-దక్షిణము

ప్రకటన

-★-

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సంతోషంగా ఈ క్రింది ప్రకటన జేస్తున్నది

తన డిపోజిటర్ల వివిధ అవసరాలను తీర్చే ఉద్దేశంతో 1962 అక్టోబరు 1 వ తేదీనుంచి సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ల సందర్భంగా అనేక సౌకర్యాలు చేస్తున్నది. ఏమిటంటే, వారానికి రెండుసార్లు (వారానికి ఒకసారి బదులు) డబ్బు తీసుకోవచ్చు. కనీసపు బ్యాలెన్సు 100 రూపాయలు ఉంచినట్లయితే (రూ 200 నుంచి తగ్గించడమైంది) చెక్కు పుస్తకాలు, వాడుకోవచ్చు.

తక్కిన వివరాలకు
మీ సమీపంగా ఉన్న బ్యాంకు శాఖలో
అడగండి

మీరు డిపాజిట్ చేసే డబ్బు హెచ్చుగా ఉన్నాసరే, తక్కువగా ఉన్నాసరే, డిపాజిట్లు మొదలైన సౌకర్యాలను మీరు వినియోగించుకోవలసిందని మీ దగ్గరలోను న్న స్టేట్ బ్యాంక్ శాఖ కోరుతున్నది.

★

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇండియాలోని ప్రముఖ బ్యాంకు — దేశసేవ దాని ఆశయం

SISTA S-SB-68A





ఇదుగో దివ్యమైన కానుక

ఒక ప్లేటో పెన్ మరియు ఒక ప్లేటో బాల్-పాయింట్ పెన్, రెండున్నూ ఆకర్షణీయమైన పెట్టెలో నున్నవి ప్రతి శుభ సమయమందునూ మీరు ఎన్నుకునే ఒక బహుమానం — ఆమెకు ఆయనకు మరియు మీకు!

plato

ప్లేటో ప్రెసెంటేషన్ సెట్

మాత్రి పెన్ అండ్ ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
ప్లేటో పెన్లు మరియు ఇతర గుర్తుగల కొంటెన్ పెన్లు పాలు మరియు విదేశాగమన నిర్మాతలు
పోర్ట్ బిల్యాంక్ బి మెట్రో కెన్ కెన్ బిల్ 1 పేటెంటు చేసిన క్రిస్టల్ స్టీల్ బాల్ పాయింట్

SIstpl MP 130 Tel

DA 62/483

గంటల పంచాంగం

శ్రీ శుభకృతు సం॥ఆశ్వయుజ బ॥ దశమి 1962సం॥ అక్టోబరు 23 మంగళవారం
సూ॥ దశమి ఉ 6-17. మఘ రా 9-26; వర్జ్యం ఉ 8-3 ల 9-51 కు
బ॥ ఏకాదశి అక్టోబరు 24 బుధవారం సూ॥ ఏకాదశి వ 8-41; పూర్వఫల్గుణి రా 12-26; వర్జ్యం ఉ 6-26 ల 8-14 కు.

ఆంధ్రపత్రిక

ఒడులేయని యువరించిన
పరవర యుద్రియము తన సుపంబువ కగు రా
పొదులకు పని పేయుటకిని
పరాయణము పరమధర్మపథకము లెల్లన్
(మహాభారతము)

శ్రీ శుభకృతు సం॥ ఆశ్వయుజ బ॥ దశమి
మంగళవారం

సరిహద్దు యుద్ధం

సరిహద్దులలో చైనా దురాక్రమణ 'విస్తరణ యుద్ధం'గా మారింది. ఇంతవరకు చిల్లర సంఘర్షణలుగా సాగుతూవచ్చిన ఈపోరు ఇప్పుడు దాదాపు యుద్ధంగానే పరిణమించింది ఇందుకు పూర్తిగా బాధ్యత వహించవలసింది చైనా యే మొన్న శనివారంనాడు ప్రారంభమైన ఈ యుద్ధం కమ్యూనిస్టు తత్వ నిజస్వరూపం ఏమిటో పూర్తిగా బహిరంగం చేసింది. దురాక్రమణ కమ్యూనిస్టుల విధానం, యుద్ధోన్మాదం వారి జాడ్యం.

ఇది ఇట్లా అని ఎంతకాలం క్రిందటో వ్యక్తం అయినా భారత ప్రభుత్వం ముఖ్యంగా భారత రక్షణశాఖ ఈ విషయంలో చైనా దురాక్రమణ ప్రారంభం అయిన దగ్గరనుంచి, వారిమంచి తనంమీద, వారి సౌజన్య సౌహార్దాల మీదనే ఎక్కువగా ఆధారపడి వారిని విశ్వసించి సరిహద్దులలో తగినంతగా రక్షణ బందోబస్తు చెయ్యలేకపోయింది. తీరా చైనా కమ్యూనిస్టుతత్వం అసలు స్వరూపమేదో అర్థం అయిన తర్వాత సరిహద్దులరక్షణకు తగినచర్యలు తీసుకొనడం ఆరంభించేనాటికి, చైనా ఉత్తర ప్రత్యుత్తరాల తంతు ఒకవైపు సాగిస్తూనే, సరిహద్దులలో మితి మీరిన సేనలను సమీకరించుకోగల్గింది, రవాణాసౌకర్యాలను సమకూర్చుకోగల్గింది. ఇప్పుడు ఇటు ఈశాన్యసరిహద్ద(నీఫా)లో నేమి, అటు లడక్‌లోనేమి మన సైన్యం ఎంత ధైర్యసాహసాలను ప్రదర్శిస్తున్నా దూరదృష్టిలేని మన విధానాలవల్ల ఎక్కువ ఇబ్బందులకు లోనవుతున్నది.

సరిహద్దులలో మన కేమి, మనసైన్యానికేమి ఇట్టి అసమస్థితి కల్గడానికి మనం ఒకరినిగాక మన ల్నే నిందించుకోవలసి వస్తున్నది. చైనావంటి దురాక్రమణతత్వ దేశం సరిహద్దులలో పొంచివుండగా వారు మనతో ప్రతి చిన్న విషయంలోను తీవ్రమైన తగాదాను పెంచుకుంటూ వుండగా ఈ సరిహద్దుల విషయమై తగినంత జాగ్రత్తముందే దూపించలేకపోయామని ఇప్పటి సంఘటన లేరుజువుచేస్తున్నాయి. సైన్యానికి తగిన ఆయుధాలు వున్నాయా శీతాకాలం హిమాలయాల శీతోష్ణస్థితిని తట్టుకోగలదుస్తులు వున్నాయా అక్కడ సైన్యానికి ఆయుధ సామాగ్రి ఇతర సామగ్రులు అందచేయడానికి మార్గాలేమిటి అనే విషయాలు రక్షణమంత్రి చేస్తున్న ప్రసంగాల ధోరణిని బట్టి చూస్తే ఇవన్నీ ఇంకా ఇప్పుడుజరగవలసిన పనులుగానే కన్పిస్తున్నాయి. కొండలు పడ్డట్లుగా వున్న చోట్లకు, దారి తేన్న సరిగాలేని చోట్లకు విమానాలమీద సరుకు సరఫరా చేయవలసివస్తున్నది, ఇదినిజంగా చాలా చిక్కుతో కూడిన విషయమే.

ఇప్పుడు చైనా మనమీద ఎట్లాగూ యుద్ధంసాగిస్తున్నది కాబట్టి ఇప్పుడన్నా ఈ ప్రమాదాన్ని తట్టుకోగల విధానాలేమో స్పష్టంగా ఆలోచించుకోవాలి. అంతేగాక చైనాతో రాయబారి సంబంధాల సమస్య కూడా తేల్చుకోవలసివున్నది. ఈ రాయబారి సంబంధాలు వున్నా ఒకటే, కున్నా ఒకటిగానే వున్నది. ఈ విషయాన్ని గూర్చి ఏదో ఇంకా ఆలోచించవలసిన అవసరం అంతగా గోచరించడంలేదు. ఇక్కడ ఇంకా తాత్సారం చెయ్యవలసిన అవసరమూ అంతేకాదు.

ఇప్పుడు దేశం ఎదుర్కొంటున్న ప్రధానసమస్యఒక్కటే. అది చైనా ప్రారంభించిన అప్రకటిత యుద్ధంలో ఎట్లా విజయంసాధించడమా అన్నదే. ఇందుకు తగిన సాధన సంపత్తిని మనం ఎట్లాసమకూర్చుకోవాలి? అవి మనకు లభ్యంకావాలంటే ప్రభుత్వం ఏవిధానాలు అనుసరించాలి? ఈ ప్రధాన సమస్యలకు ఇప్పుడు సమాధానం ఏమిటో తేల్చుకోవలసివున్నది ధర్మోపన్యాసాలవల్ల యుద్ధంలో పూర్తిగా బహిరంగం చేసింది. దురాక్రమణను త్రిప్పికొట్టి మన సరిహద్దులను శత్రుదుర్నిరీక్ష్యంగా చేయాలంటే అందుకు ఇప్పటి తమ విధానాలను, పద్ధతులను ఆలోచనలను ఎట్లాసంస్కరించుకోవలసి వున్నదో ఆలోచించుకోవాలి.

గత మూడు రోజులుగా మన సైన్యాలు ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ చైనా దురాక్రమణదారులను వీరోచితంగా ప్రతిఘటిస్తున్నాయి. అవసరాన్ని బట్టి కొన్ని అగ్ర స్థావరాలను వదిలిపెట్టినా అది వెనుకంజ వేయడం మాత్రం కాదు యుద్ధంలో చైనా దురాక్రమణదారులు పొందుతున్న నష్టాన్ని బట్టిచూచినా ఈవిషయంవ్యక్తం అవుతుంది. అంతేగాక చరిత్రలోకూడా దురాక్రమణదారుల యుద్ధపద్ధతులు ఇప్పటి చైనాపద్ధతులనుపోలేవున్నాయి. పెద్ద ఎత్తు దండయాత్ర చేసి, కొంతదేశాన్ని ఆక్రమించుకోగానే విజయం లభించినట్లు భావించడం వారికి అలవాటు కాని ఇల్లు అలకగానే పండగ కాదనేసంగతి మరచిపోకూడదు. ఈ విషయాన్ని మన సైన్యం చైనావారికి రుజువుచేసి చూపిస్తుందనడంలో ఆశ్చర్యంలేదు. హిట్లర్‌కు ప్రపంచ ప్రజలు, ప్రజాస్వామిక దేశాలు ఇచ్చిన సమాధానాన్నే భారత సైన్యం భారతప్రజల అండదండలతో చైనా దురాక్రమణదారులకు గట్టిగా ఇస్తుంది.

ఇప్పుడు భారత సైన్యం నిర్వహిస్తున్న గురుతర కార్యభారాన్ని దేశం అంతా ఏకకంఠంతో సమర్థిస్తున్నది, సమర్థించితీరాలి.

మాస్కో మౌనముద్ర

మాస్కో, అక్టోబరు 22: చైనా భారత్ సరిహద్దు సంఘర్షణ ప్రారంభమై మూడవరోజు జరుగుతున్నా రష్యన్ పత్రికలు నేడు కూడా మౌనముగా వున్నాయి

కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రవదా తమ పెకింగ్ విలేకరి పంపిన "ఈ సంవత్సరం చైనావారి లోహం వుత్పత్తి" గూర్చిన అంశమును ప్రకటించింది.

చైనాతో సంబంధాలు తెగతెంపు చేసుకోవాలి

స్వతంత్రపార్టీ కార్యదర్శి మసానీ ప్రకటన

బొంబాయి, అక్టోబరు 21

స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి ఎం. ఆర్. మసానీ బొంబాయిలో ఒక ప్రకటనచేస్తూ, కమ్యూనిస్టు చైనా నుంచి మనకు రాగల ప్రమాదాన్ని ప్రభుత్వంగాని ప్రజలే చాలా ముందుగ గ్రహించి వున్నారనీ, కనుక సహజంగా వారు మనవేపున వున్నదన్నుగా నిలబడతారనీఅన్నారు పడిండ్ల పై చిలుకు నుంచి చైనా విస్తరణ ధోరణిపట్ల మన ప్రభుత్వం అవలంబిస్తూ వచ్చిన కాటస్థ్యానికీ, తృప్తిపరచే ధోరణికీ కడుగానే కాజాపరిణామాలను పరిగణించాలనీ, ఇకనైనా మన ప్రభుత్వం వెంటనే చైనాతో దౌత్యసంబంధాలను త్రెంచివేసుకోవాలనీ రక్షణశాఖను దేశంయొక్క, సాయుధ బలగాల యొక్క విశ్వాసాన్ని అచుకోగల వారికి అప్పగించాలనీ ఆయన అన్నారు

ఇంకా ఈ దిగువ చర్యలు తీసుకోవాలనికూడా శ్రీ మసానీ సూచించారు (1) టిబెట్టు ప్రభుత్వాధిపతిగా దలైలామాను గుర్తించటం, ఆ దేశంలో రెండేండ్లుగా చైనావారిపై ప్రతిఘటనోద్యమం జరుగుతున్న ఖంపాలకు ఆయుధాలు సప్లయి చేయటం (2) నేపాల్‌తో సన్నిహిత స్నేహసంబంధాలను మరల ఏర్పరుచుకోవటం. (8) దక్షిణ, ఆగ్నేయ ఆసియాలలోని స్వతంత్ర దేశాల సన్నిహితనీ సమావేశపరిచి, అందరినీ ఎదుర్కొనే ప్రమాదానికి ప్రతిగా ప్రాంతీయ రక్షణకు సమష్టి చర్యల గురించి ఆలోచించటం.

దేశవిద్రోహులపట్ల దృఢ వైఖరి

ప్రజాసోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్. జి. గోరే పూణెనుంచి నేడొక ప్రకటనచేస్తూ, భారత కమ్యూనిస్టుపార్టీపంట దేశవిద్రోహులపట్ల ప్రభుత్వం దృఢమైనవైఖరి వహించాలనీ, పౌర స్వేచ్ఛల పేరుతో తన గొంతుపిసికే అవకాశం శత్రువులకు ఇవ్వటం ప్రజాస్వామ్యం కాదనీ అన్నారు.

జిల్లా ఆర్థిక వ్యవస్థను యుద్ధశాలను గుణంగా పునర్వ్యవస్థీకరించాలనీ, ప్రస్తుతి సమయంలోనే దానిని అవకాశంగా తీసుకోదలిచే దొంగ వ్యాపారస్థులను, లాభార్జనపరులనూతీవ్రంగా దండించాలనీ కూడా ఆయన ప్రభుత్వాన్ని కోరారు ప్రజలలో ధీరోదాత్తం కలిగించటంద్వారానే, చైనాన్ని ఎదుర్కొంటున్న ఉపద్రవాన్ని వారికి బాగా తెలియజేసి, కర్తవ్యోన్ముఖులను చేయాలని శ్రీ గోరే అన్నారు

లడక్‌లోనూ, నేఫాలోనూ ఒకేసారి ముట్టడులు ప్రారంభించటంవల్ల చైనా 'శాంతి స్నేహసంబంధాలు' అని పైకి మాటలు చెబుతూ చాటున యుద్ధప్రయత్నం చేసినట్లు స్పష్టం అయిందని ఆయన అన్నారు.

'ధైర్య స్థైర్యాలతో వ్యవహరించాలి'

పోషలిస్టుపార్టీ జాయకుడు రామమనోహర్ లోహియా ఢిల్లీలో ఒక ప్రకటనచేస్తూ, చైనా గురాక్రమణవల్ల ఏర్పడిన పరిస్థితిని ధైర్యస్థైర్యాలతో ఎదుర్కొనాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు, ఈ పరిస్థితిమాని కలవరపడవలసిన అవసరమేమీ లేదు. కాని చైనావారిని అనుసరించదలచిన విధానమేమిటో ఇప్పుడు దేశం యావత్తూ స్పష్టంగా తెలుసుకోవాలి టిబెట్టుపై చైనా ఆధిపత్యాన్ని అంగీకరించటంలో మన ప్రభుత్వం పొరపాటు చేసింది ఇప్పుడు చైనా నమ్మకద్రోహం చేసింది కనుక, ఆ ఆధిపత్యాన్ని తిరస్కరించి మన సేనను అక్కడకు పంపివ్వాలి. అని డాక్టర్ లోహియా అన్నారు.

కమ్యూనిస్టు ప్రముఖుల ఖండనలు

భారతదేశంపై చైనా జరుపుతున్న తాజా దురాక్రమణ చర్యలను 'అసందిగ్ధంగా' ఖండిస్తూ, చైనా వారిని తరిమికొట్టటానికి ప్రభుత్వం తీసుకొనే చర్యలకు తమ అనుదరులు పూర్తిగా బలపరుస్తారని హోమీ ఇస్తూ పలువురు కమ్యూనిస్టు ప్రముఖులు నేడు ప్రకటనలు చేశారు.

మహారాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ఎస్. జి. సర్దేశాయ్, ఆ పార్టీ పత్రిక 'యుగాంతరి' సంపాదకుడు జి అధికారి సమష్టిగా ఒక ప్రకటనచేస్తూ, పై 'సంప్రతింపులు' అంటూనే బలప్రయోగం ద్వారా పరిహద్దు సమస్యను పరిష్కరించుకోవాలని చైనా తలుస్తున్నదనేందుకు తాజా పరిణామాలు నిదర్శనంగా వున్నవన్నారు. 'చైనా మన ప్రాంతంపై ముందుగానే ఆలోచించుకొని, భాగా ఖండిస్తామై, నిష్కారణంగా జరిపిన దురాక్రమణను మేము అసందిగ్ధంగా ఖండిస్తున్నాము మనదేశపు అఖండత్వాన్ని కాపాడేందుకు భారతప్రభుత్వం తీసుకునే సకలచర్యలూ మేము పూర్తిగా సమర్థిస్తాము మన మాతృభూమి పవిత్రతనుకాపాడే పవిత్ర కార్యనిర్వహణలో మిగతా దేశీయపక్షం దరితో పాటు కమ్యూనిస్టులు కూడా సమైక్యంగా పాల్గొంటారని వెల్లడిస్తున్నాము.' అని వారు ప్రకటించారు

కేరళ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి నీ అచ్యుతమీనన్ తిరువనంతపురంలో ఈ దిగువ ప్రకటనచేశారు: మన సేలపై ఏ పరదేశీయ కానీ అడుగు పెట్టాన్ని దేశం సహించదు మాతృదేశ రక్షణకై ప్రభుత్వం తీసుకొనే సకలచర్యలనూ కమ్యూనిస్టులు బలపరుస్తారు. ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా సవరంబరు 1 వ ప్రభుత్వ కార్యాలయాల ముందు సాగించదలిచిన నిరాహారదీక్షా కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నాము.

అస్సాం రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి నేడు గౌహతీలో అవసరమనుకోబడితే ఈ దిగువ తీర్మానం చేసింది: చైనావారు భారత దేశపు ఈశాన్య, వాయవ్య సరిహద్దులపై భారీయెత్తున దండయాత్రలను ప్రారంభించటాన్ని ఖండించింది.

సంప్రతింపుల ద్వారా సరిహద్దుల సమస్యా పరిష్కారం అనేమాటాన్ని చైనా విస్మరించిందని ఇందువల్ల స్పష్టం ఈ స్థితిలో భారతదేశ అఖండత్వాన్ని కాపాడటం, దురాక్రమణను ప్రతిఘటించటం, ఇది చేస్తూనే సంప్రతింపులకు అవకాశాన్ని వుంచటం అనే భారతప్రభుత్వ విధానాన్ని పూర్తిగా బలపరుస్తున్నట్లు తీర్మానం దృఢంగా ఆనందిద్దాంగా ప్రకటిస్తున్నది.

భోపాల్‌లో కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేసిన ఒకసభలో చైనా దురాక్రమణ నుంచి మన సరిహద్దులను రక్షించేందుకు ప్రభుత్వం తీసుకొనే సకల చర్యలనూ సమర్థిస్తూ తీర్మానం చేశారు. అన్ని రాజకీయపక్షాలూ ప్రజలూ ఒక్కటై ప్రభుత్వానికి అండగా నిలబడాలనికూడా ఆ తీర్మానంలో వుంది సరిహద్దును పాదర్శంగా సంరక్షిస్తున్న మన సైనికులకు అభినందనలు కూడా ఈ తీర్మానం ద్వారా అందజేయబడినాయి.

జబ్బల్‌పూర్ జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి ఎల్ ఎస్ మిశ్రా తాజా చైనా దురాక్రమణ చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, ఆక్రమిత ప్రాంతాలనుంచి వారిని తరిమివేయటంలో ప్రభుత్వానికి కమ్యూనిస్టుపార్టీ పూర్తి మద్దతు వుంటుందని ఒక ప్రకటన చేశారు.

7 స్థావరాలు చైనా వశం

చైనా వార్తాసంస్థ వెల్లడి

తమ సైన్యం విశేషంగా నష్టపడ్డట్లు ఒప్పుకోలు

పెకింగ్, అక్టోబరు 21: 'దురాక్రమణ జరుపుతున్న భారతీయసేనల నుంచి ఏడుస్థావరాలను తన వైన్యాలు తిరిగి స్వాధీనపరచుకున్నాయని' చైనా తెలియజేసింది వివాదప్రాంతమైన హిమాలయాపరిహద్దు తూర్పు కొన వద్ద కొనసాగుతున్న భయంకరపోరాటంలో యీ స్థావరాలు "తిరిగి తమవశమైనట్లు" సదరు చైనావార్తాసంస్థ నేడు ప్రకటించింది

ఈ స్థావరాల జాబితాకూడా యీ సంస్థ వెల్లడించింది అని. జంగ్ పుటియాం, చెకోపూ కెనింగ్ పై, బిహ్ తింగ్ పూ, టాంగ్, జ్యాంగ్ పా, డోకుంగ్ బ్రిడ్జి.

సరిహద్దు పల్చుకొనవలసిన భీకర పోరాటంలో కూడా చైనా సైన్యాలు "అనేక సార్లు తమ స్థావరాలనుంచి భారతీయులను ఖాళీచేయించాయని సదరు చైనా వార్తాసంస్థ తెలిపింది.

"తూర్పుప్రాంతంలో కెచిలాంగ్ నది (వాంకాయా) పొడుగునా పెద్దపెట్టున కాల్పులు జరుపుతూ భారతసైన్యాలు యీ ఉదయం కొత్తగా ప్రారంభించిన దాడిని, చైనీయులు అత్మరక్షణ చేసుకోవాలనే నిశ్చయంతో తిప్పికొడుతున్నారనికూడా యీ ప్రకటనలో ఉంది.

ఇంతకుముందు చైనా రక్షణశాఖ ఒక ప్రకటనచేస్తూ, సరిహద్దు ఉధియాత్రా నిన్న చేలరేగిన భీకర పోరాటంలో తమ సేనలు భారతీయులనుంచి కొంత భూమిని గెల్చుకున్నాయనీ, యీ పోరాటంలో చైనీయులు 'ఎక్కువగా నష్టపడ్డారనీ నిలదీంచింది.

భారతీయు పై చైనీయులు దాడి చేశారన్న శ్రీకృష్ణమీనన్ ప్రకటన పట్ల అబద్ధమని యీ ప్రకటన పేర్కొన్నది. భారతీయుల్లో ఎందరు మరణించిందీ మాత్రం చైనా రక్షణశాఖ పేర్కొనలేదు

చైనా మంత్రిమండలి నిన్న ఇక్కడ సమావేశమైంది అయితే యీ సమావేశానంతరం నేడిక్కడ జారీచేయబడిన నివేదికలో యీ పోరాటం ప్రస్తావ లేదు.

ఈ మంత్రి మండలి సమావేశానికి ఎవరు అధ్యక్షత వహించిందీ గూడా యిందులో పేర్కొనబడలేదు. మామూలుగా యీ సమావేశాలకు ప్రధాని చౌఎన్‌లై అధ్యక్షత వహిస్తుంటారు.

భారతదేశం, సరిహద్దుల్లో యిట్లా "రెచ్చగొట్టటం" అమెరికా నుంచి ఎక్కువ సహాయం పొందటానికి తోడ్పడ్డదని నవచైనా వార్తా సంస్థ పేర్కొన్నది. "చైనావారి భారతదేశం ఎంతో ఉద్ధృతంగా దాడిజరిపితే అమెరికా నుంచి భారతదేశానికి ఆర్థిక ఎక్కువగా సహాయం లభిస్తుందని" యీ సంస్థ తెలిపింది

చైనా వ్యతిరేకోద్యమాన్ని ఉద్ధృతం చేయటానికి అమెరికా ఉన్నతాధికారులు భారతదేశాన్ని ఆదేశనిగా ప్రోత్సహిస్తున్నారని గూడా యీ వార్తా సంస్థ ఆరోపించింది వారిలో చాలామంది, భారత ఉద్యమంతో అమెరికా సహాయాన్ని ముడిపెట్టారని నవచైనా వార్తా సంస్థ పేర్కొన్నది

దక్షిణాఫ్రికా

మేధావులు; రాజకీయాలు

[శ్రీ ఆంథొనీ డీలియన్]

(ఆదివారం తరువాయి)

దక్షిణాఫ్రికా పరిస్థితిపట్ల మేధావులకు కలిగిన నిస్పృహ ఎలాంటిదో ఆంగ్ల భాషా విశ్వవిద్యాలయాలలో స్పష్టంగా కనిపిస్తుంది ముఖ్యంగా ఇంగ్లీషుభాషలో ఇందుకు తార్కాణం ఈ శాఖలలో పనిచేస్తున్న ప్రొఫెసర్లు లెక్చరర్లు కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలకు వెళ్లిపోతున్నారు చరిత్ర శాఖలలో కూడా నానాటికీ అధ్యాపకుల కొరత హెచ్చుతోంది. దక్షిణాఫ్రికా గూర్చి సమగ్ర గ్రంథం వ్రాసిన లియొనార్డ్ థామ్‌సన్, "పసిఫిక్ ఎఫైర్స్" అన్న గ్రంథం వ్రాసిన ఆర్థర్ కెప్పెల్ జోన్స్ విద్యశాలకు వెళ్లిపోయారు వీరిద్దరూ ముప్పదేండ్లుగా చరిత్రకారులు శాస్త్రవేత్తలు విరివిగా అవసరమైన ఆ శాఖలలో దక్షిణాఫ్రికాలో వారంతరత ఏర్పడుతోంది. ఒకప్పుడు గర్వకారణంగా ఉన్న కేప్‌టౌన్ విద్యాకళాశాల, ఆ పంప విజ్ఞాన శాస్త్ర విభాగాలు ఇప్పుడు సిబ్బంది కొరతతో సతమతమవుతున్నాయి. దక్షిణాఫ్రికా విశ్వ విద్యాలయాలలో ఈ వాడు అధ్యాపకుల కొరత ఏర్పడుతోందంటే అందుకు అనేక కారణాలు ఉన్నాయి అధ్యాపకులకువిదేశాలలోనుంచిజీతాలు, ఎక్కువ అవకాశాలు లభిస్తూ ఉండటం ఒక కారణం కావచ్చు. కాని ఇక్కడ జీవితం నిశ్చారంగా ఉండటమే అన్నిటికంటే ప్రధానకారణం. ఆ భిన్నత్వ నిరోధకులు 15 సంవత్సరాలుగా పాగిస్తున్న పరిపాలనవల్ల ఏర్పడిన పరిస్థితి ఇది

ఇంగ్లీషు విశ్వ విద్యాలయాలలో వాతావరణం కూడా ఇంతకంటే మెరుగు గాలేదు ఏర్పరిచబడి ఎన్ని నిరసన పత్రాలు విమాన పంతిక్రాలు చేసినా, ఎన్ని తీర్మానాలు తీర్మానాలు ఆమోదించినా ఎన్ని ఊరేగింపులు జరిగినా పరిస్థితి అట్లాగే ఉన్నది

ఇక్కడ ఇప్పుడు మిగిలి ఉన్న జిజ్ఞాసువులలో సమస్తులైన వారు ఏదో విశ్వాసంతో పని చేస్తున్నారు కాని, ఆ భావంతో పనిచేయటంలేదు కేప్‌టౌన్ విశ్వవిద్యాలయం ఆఫ్రికాపరిశోధనశాఖలో పని చేసున్న డా॥ జాన్ సిమన్స్ ప్రతిమంతుడైన వాగ్మీ. ఏ ఆరోపణ లేకుండా ప్రభుత్వం కారాగారంలో ఉంచినా, పథిలలో ప్రసంగించకుండానూ, వ్రాయకుండానూ నిషేధపుటుత్తరవులు జారీచేసినా, ప్రత్యేక పోలీసులు నిరంతరం కనిపెట్టి ఉన్నా అయన ధైర్యంగా తమ పని తాము చూచుకుంటున్నారు రోడ్స్ విశ్వవిద్యాలయంలో ఆంగ్లభాషా విభాగం అధిపతిగా పని చేస్తున్న అంగ్లికన్ మతవాదుని ప్రొఫెసర్ గ్రెబ్లర్ ఎన్ని అవకాశాలనో జారవిడుచుకుని అక్కడ ఉన్నారు విట్‌వాటర్‌స్రాండ్ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ జకారియా జిలీమే, కేటాల్ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న డా॥ ఎడారీ బ్రూక్స్ పౌరసత్వపు హక్కులను తిరిగి పొందటం ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యనూ ప్రతిఘటిస్తున్నారు

విద్యాసంస్థల ప్రపంచంలో దక్షిణాఫ్రికా విశ్వవిద్యాలయాలు నీవాటికే తమ స్థానాన్ని తిరిగి పొందిగల అవకాశం అంటూ ఉంటే, ఇలాంటి పురుషులవల్లా, ప్రొఫెసర్ విల్సన్ వంటి స్త్రీలవల్లా అది సాధ్యమవుతుంది తమ సహచరులు ధైర్యం కోల్పోయి, విదేశాలకు పారిపోయిన తిరుగుళంలో వీరు ఇక్కడ ఉండి పనిచేస్తున్నారు. కాని ఇక్కడ ఖాళీ అయిన స్థానాలను భర్తీ చేయడానికి విదేశాలనుంచి ప్రతిభావంతులైనవారు ఎవరూ రావటంలేదు.

పెక్కుమంది ఆఫ్రికన్ విద్వాంసులను మిశ్రమజాతి విద్వాంసులను కూడా దేశంనుంచి గెంటివేయటమో వారే వెళ్లిపోవటమో జరిగింది. వీరందరిలోను ప్రొఫెసర్ జకరయ్యా మాథ్యూస్ అత్యంత ప్రతిభావంతుడు. తనవారితో కలసి ఉండాలని దీర్ఘ పోరాటంసల్పి ఈ సంవత్సరం మే మాసంలో ఆయన దేశాన్ని విడిచివెళ్లారు. ఇప్పుడు ఆయన ప్రపంచ పట్నాల మధ్యలో ఆఫ్రికా విభాగానికి కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆఫ్రికా భాషల ప్రవీణుడు డా॥ ఎ. పి. జోర్డాన్ ఎలాగో తప్పించుకు వెళ్లి ఇప్పుడు కొలంబియా విశ్వవిద్యాలయంలో (అమెరికా) ఆధ్యాపకుడుగా పనిచేస్తున్నారు జాబూ తెగకు చెందిన మానవశాస్త్రవేత్త డా॥ సి. ఎల్. పుకూలో ప్రస్తుతం ఉగాండాలోని మకెరిరి విశ్వవిద్యాలయ కళాశాలలో కొలంగడుపుతున్నారు "ది ఆఫ్రికన్ ఇమేజ్" "డాన్ సెకండ్ ఎవెన్యూ" అన్న గ్రంథాలు వ్రాసిన జి. ఎం. ఫొలీలీ, "బంటూ విద్యా"పట్టాన్ని ప్రతిఘటించినందుకు మరో 200 మంది అధ్యాపకులతోపాటు 1957 లో దేశంనుంచి బహిష్కరింపబడ్డారు కథా నిపుణులు రచయిత గాను ప్రతిభావంతుడైన పత్రికారచయితగానూ పేరుపొందిన లూయిస్ ఎన్ కోసీ పాస్‌పోర్టు నిరాకరించారు. ఒక్క సంవత్సరం హార్వర్డ్‌లో చదువుకు వెళ్లేందుకు ఆయన తన దక్షిణాఫ్రికా పౌరసత్వానికి తిలోదకాలు ఇవ్వవలసి వచ్చింది ఆఫ్రికా మేధావులు ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించినప్పుడు ఎలాంటి చిక్కులకు గురికావలసి వస్తోందో తెలుసుకు నేందుకు వీరిని, మరికొందరి రీతులనూ తార్కాణంగా తీసుకోవచ్చు.

కాని వీటన్నిటికంటే కూడా బ్రహ్మాండమైన ఆధ్యాత్మిక పోరాటం మరొకటి జరుగుతోంది ఆఫ్రికా హెర విశ్వవిద్యాలయాలలోనూ, టౌన్‌షిప్‌లలోనూ జాతీయ వాదులకు బుద్ధిచెందుతున్న తిరుగుబాటువర్గం మేధావులలోనూ, ప్రధాన మంత్రి డా॥ హెర్ వోర్డ్ కూ ముఖ్యమైతున్న పోరాటం ఇది డా॥ హెర్ వోర్డ్ గొప్ప మేధావి, సుశిక్షితుడైన మానవ శాస్త్రవేత్త; ఒక వార్తా పత్రిక సంపాదకుడు. ఆఫ్రికా హెర్ మేధావులు సాగించే ప్రతి తిరుగుబాటు, తమ కోసం పనిచేసే ప్రతి తిరుగుబాటు, రాజకీయంగా దానిపై దెబ్బతీస్తున్నారు ఈ మేధావులలో కొందరు ఆఫ్రికా హెర్ అస్పృశ్యులుగామారి, ప్రతిపక్షాలలో చేరుతున్నారు కాని మిగతావారు ఇంకా ఆఫ్రికా హెర్ నేషనలిస్టుపార్టీ పట్టుకుని వ్రేలాడుతున్నారు.

డా॥ హెర్ వోర్డ్ నిర్వివాదంగా చెప్పే దర్శనశాస్త్రాలలో ఈ మేధావులకు ఒక భయంకరమైన సంగతి గోచరిస్తోంది మూతిక రిపబ్లిక్ ప్రారంభోత్సవ సందర్భంలో జరిగిన ఏర్పాట్లన్నీ, వర్ణంకచ్చి కొట్టుకుపోయి నప్పుడు డా॥ హెర్ వోర్డ్ మాట్లాడుతూ తరా భావంతో పతిమతిమయ్యే దక్షిణాఫ్రికాలో వర్ణపడటం భగవత్కృపకు మానవ అని తెల్పారు. అయిదులో ఆదర్శవాదం, జాతిసంబంధమైన మూఢనమ్మకాలు, విమర్శతర్కం విచిత్రంగా మేళవించి ఆఫ్రికాన్స్ జీవితాన్ని అన్నివిధాలా బాళేవిల చెయ్యడానికి ఉపకరిస్తున్నాయని అయిన ప్రత్యర్థులు అంటారు.

కాని ఇందుకు అందరూ ఒకే మార్గంలో పనిచెయ్యటం లేదు. పిటోరియా విశ్వవిద్యాలయం తత్వశాస్త్ర ప్రొఫెసర్ ఫిలిప్ పిహ్లారియస్, మల్టీరేషియల్ ప్రోగ్రెసివ్ పార్టీకి సన్నిహితుడై తమ ప్రతిఘటనను వ్యక్తం చేశారు జాతివివక్షతా విధానాలను తీవ్రంగా ప్రతిఘటించిన డా॥ ఆల్బర్ట్ గ్రేహెర్ యూనైటెడ్ పార్టీలో మధ్యేమార్గంలో ఉండిపోయారు. డా॥ జెనిమరైస్ ప్రొఫెసర్ ఎల్. జె ప్లెసిస్, ప్రొఫెసర్ నిక్‌లిపర్, జె మొదలైన వారంతా నేషనలిస్ట్ పార్టీనే అంటిపెట్టుకుని ఉండి ప్రతిఘటిస్తున్నారు. పనూలోవ నలవద్దనే వివిధ జాతులను విడదీయవచ్చునని, ఆటాకాక బలవంతంగా, ఫాసిస్ట్ పద్ధతులలో పాధించే పేరు పాటు నిరర్థకమని వీరు భావిస్తున్నారు.

ఈ సంగతి ఎట్లా ఉన్నా, దక్షిణాఫ్రికాలో మేధావులు అన్నిరంగాలలోనూ సాగిస్తున్న పోరాటం జాతీకి విప్లవమవుతోందని చాలా మందికి అనిపిస్తోంది, కాని డా॥ హెర్ వోర్డ్ చర్యలుమాత్రం ఆయన అట్లా భావిస్తున్నట్లు కనిపించటంలేదు. ఆయన అంచనా నిజమేకావచ్చు.

—ఫోరం సర్వీస్]

లేఖలు

అనంతపురం జిల్లాలో ఉపాధ్యాయులు

అర్యా, అనంతపురంజిల్లా పరిషత్ వారు వుద్యోగముల కొరకు దూరచేలవాకట్టి దరఖాస్తులు పంపుకోవలసిందిగా జాన్ నెలలో ప్రకటించినారు జాన్ నెలలో దరఖాస్తు చార్లకు జారె మాసములోను, జారె మాసపు దరఖాస్తు చార్లకు ఆగస్టు మాసమందు ఇంటర్వ్యూలు పంపబడును ఇంటర్వ్యూలకు వారి స్వంతఖర్చులపై కావలసియుండునని ప్రకటించినారు. ఇప్పటికి దరఖాస్తులు పంపిన మాసములనుచున్నది ఇంతవరకు ఇంటర్వ్యూలు పంపలేదు. పరికదా అనంతపురంజిల్లాలో ఉపాధ్యాయులకొరత ఏర్పడినదని, 120 పాఠశాలలో సుశిక్షితులయిన ఉపాధ్యాయులకొరత ఏర్పడిందని, ఇతరజిల్లాల వారైనా దొరుకుతారేమని చూస్తున్నారన్న ప్రకటనలు వచ్చాయి. ఆ జిల్లాకు సంబంధించినవారే మూడు సంవత్సరాలుగా వరుసగా దరఖాస్తులు పంపుచున్నా ఇంటర్వ్యూలు వచ్చినవారికి ఉద్యోగము లివ్వలేదు ఈ రోజు దరఖాస్తు పంపి అయిదుమాసము లైనా ఇంటర్వ్యూలు రాకపోవడం జరుగుతూవుంటే ఇతర జిల్లాలవారు అనంతపురం జిల్లాకు ఎలా వెడతారు? ఉద్యోగములకొరకు దరఖాస్తులు పెడుతూనే వున్నారు అదృష్టమున కొలది ఉద్యోగమే దొరికితే అది వెసంగి నెలవులకు ఇక యేర్పరచి మాసములో వుండును. ఉద్యోగము చేరి నది మొదలు వేసంగి నెలవులలో పుట్టి మాసములకు తిక్కుక పర్వీసు వుండకూడదు. అలావుంటే ఆ వుద్యోగికి వేసంగి నెలవులలో పూర్తిగాను, అతి దూరం పిటికి కారణం ఇంటర్వ్యూలకు అలస్యంగా ఇచ్చి ఉద్యోగములు అలస్యంగా యివ్వటంవల్లనే యేర్పడు తుంది ఈ కారణములవల్లనే అర్హత వుపాధ్యాయుల కొరతకు కారణం. కాన దరఖాస్తు చార్లకు

మద్రాస్‌కు మలయా ప్రధానమంత్రి రాక

విమానాశ్రయంలో ఘన స్వాగతము

మద్రాస్, అక్టోబరు 21 మలయా ప్రధానమంత్రి టుంకు అబ్దుల్ రహమాన్ కలకత్తానుండి నేటి మధ్యాహ్నము కైమానిక దళమువారి 'ఫ్లుక్' విమానములో ఇక్కడికి వచ్చారు

మలయా, భారతి జాతీయ పతాకాలతో అలంకరించబడిన విమానము సరిగా రెండు గంటలకు విమానాశ్రయంలో దిగింది. ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, మలయా అసిస్టెంటు హైకమిషనర్ శ్రీ టి హెచ్ డూ గారత్నం స్వాగతము చెప్పారు. శ్రీ కామరాజ్ మలయా ప్రధానమంత్రికి పూలదండ వేశారు

ప్రధానమంత్రి పంటబారి పతిమనిషి అన్ మరుపాలోడ్డయ్యా, నిర్మాణాల మంత్రి శ్రీ వి టి సంబంధము, వారి భార్య, భారతదేశములో మలయా హైకమిషనర్ శ్రీ చెల్వ సింగం మలయాలో భారత హైకమిషనర్ శ్రీ వై. కె పూరి వున్నారు

టుంకు అబ్దుల్ రహమాన్ భారత కైమానికదళము వారి గౌరవ నివాళి వందనమును స్వీకరించారు కైమానికదళము బ్యాండుమలయా, భారత జాతీయ గీతాలను ఆలాపించారు

ప్రధాన న్యాయమూర్తి, శాసన సభ్యులు, మంత్రులు, దౌత్య ప్రతినిధులు మరఫ్, రక్షణదళాల ప్రతినిధులు, జాయింటు ఇన్‌స్పెక్టరు జనరల్, కమిషనర్‌లు మలయా ప్రధానికి పరిచయం చేయబడ్డారు మలయన్ విద్యార్థి బృందము శ్రీ టుంకూకు స్వాగతము చెప్పారు

23న హైద్రాబాదుకు మలయాప్రధాని రాక

విమానాశ్రయానికి ప్రత్యేక బస్సులు

హైద్రాబాదు, అక్టో 22 మన దేశంలో అధికార పర్యటనలో వున్న మలయా ప్రధానమంత్రి శ్రీ టుంకూ అబ్దుల్ రహమాన్ అలీ-హాళ్ యీ నెల 28 వ తేదీ మా॥ 4-30 గంటలకు విమానంలో హైద్రాబాదుకు వస్తారు ఆయన 24 వ తేదీ ఉ॥ 9-30 గంటలకు హైద్రాబాదునుంచి బయలుదేరుతారు

మలయా ప్రధాని నగరానికి వచ్చేటప్పుడు విశేషప్పుడు ప్రజల స్వాగతార్థం ఆ రెండు రోజుల విమానాశ్రయానికి ప్రత్యేక బస్సులు నడుస్తాయి.

మంత్రుల కార్యక్రమాలు

హైదరాబాదు, అక్టో 20 — పద్మవిభూషణ్ ముఖ్యమంత్రి శ్రీ యం అప్పారావు అక్టోబరు 30 వ పూజా సెలవుదినం 6 వ తేదీన తిరిగివస్తారు

కేంద్ర ఉపమంత్రి శ్రీ ఎస్ డి విద్యా 30 వ తేదీన విమానములో హైద్రాబాదుకు వచ్చి 1 వ నవంబరు లో ఢిల్లీకి తిరిగి వెడతారు

"ది న్యూస్" పత్రిక కార్యాలయాన్ని సందర్శించిన శ్రీయుతులు ఎస్ రాధాకృష్ణ కె ఎం మాత్యూ, ఎ ఆర్ దివాకర్, పెడ్‌బ్లాస్ కెన్‌షిన్ (నైట్ ఎడిటర్)

భారత్‌కు రష్యా మద్దతుపై పాశ్చాత్యుల వైఖరి నిర్ణయం

సరిహద్దు స్థావరాల ముట్టడి అగ్రరాజ్యాల ప్రచ్ఛన్నయుద్ధంగా బ్రిటిష్ వర్గాల వ్యాఖ్య

లండన్, అక్టోబరు 21: భారత సరిహద్దుల్లో నిన్న చెలరేగిన పోరాటాన్ని దాదాపు యిక్కడి పత్రికలన్నీ మొదటి పుటలో ప్రముఖంగా ప్రకటించాయి "సరిహద్దు పద్మవ్యూహ యుద్ధం" "కమ్యూనిస్టులచే భారతీయులు తిరిమివేత", "సరిహద్దు పోరాటంలో పలువురి మృతి" యింకా యీ రకమైన శీర్షికలతో లండన్ పత్రికలు, భారత చైనా సరిహద్దు పోరాటాన్ని గురించిన వార్తలను ప్రకటించాయి,

పరిస్థితి ఉద్రిక్తంగా తయారవుతున్న వార్తలు కొద్ది గంటలు గడుస్తూ వస్తున్నప్పటికీ భారీ స్థాయిలో పోరాటం చెలరేగిందన్న వార్తలు చాలా మందికి విభ్రాంతి కలిగించింది ఈ పోరాటం యొక్క పరిణామాలపై యిక్కడి విస్తృతంగా చర్చ జరుగుతున్నది

తొలి వ్యాఖ్యానాలు సహజంగా జాగ్రత్తగానే వ్యక్తంచేయబడ్డాయి ప్రస్తుతం భారతదేశానికి సహాయం ఏదైనా చేయటానికి బ్రిటన్ సిద్ధంగా లేదని యీ వ్యాఖ్యలు సూచించాయి భారతదేశం అన్ని పరిస్థితుల్లో తటస్థ విధానం, పాశ్చాత్య దేశాల సహాయాన్ని కోరే అవకాశాన్ని రేకెత్తించినందని యిక్కడి వర్గాలు వ్యక్తపరిచారు భారత సరిహద్దులపై చైనా యిప్పుడు తెస్తున్న పరిణామానికి యీ విధానమే కారణమని పేర్కొనడం విశేషం

ఈ పోరాటం యిట్లా దీర్ఘకాలం జరిగేపక్షంలో భారత భద్రత పరిస్థితి ఎక్కువ కలవరిస్తోంది అని ఆర్థిక ప్రణాళికా విధానం యాక్షిస్తూ విస్తృతమైన వివరాలు యిక్కడి పత్రికలు సూచిస్తున్నాయి

నిన్న పెద్దఎత్తున దండయాత్ర ప్రారంభించినట్లు చైనా, భారతదేశాల పరస్పరం ప్రకటనల జారీఅయితే దాడి చేసే సైన్యాలే ఎక్కువ నష్టానికి గురికావటం సహజమని సైనిక నిపుణులు తెలుపుతున్నారు ఈ పోరాటంలో భారతీయులకంటే చైనీయులే ఎక్కువగా నష్టపడ్డట్లు అంగీకరించినందువల్ల, చైనీయులే ముందుదాడి ప్రారంభించి ఉండాలని అంగీకరించటానికి సుముఖులుగా ఉన్నారు మెక్‌మహాన్ రేఖకు దక్షిణంగా చైనీయులు ఆక్రమించిన భూభాగాలనుంచి వారిని ఖాళీ చేయించాలని శ్రీ నెహ్రూ భారత సైన్యాన్ని ఆదేశించిన తరువాతే యీ ప్రాంతంలోనూ లడాఖ్‌లోనూ కూడా తొలి మొదట కాల్పు తీయలని చైనా నిర్ణయించినట్లు కనిపిస్తుందని ఒకవ్యాఖ్యాత అన్నారు

ఈ సరిహద్దులో చైనా సమకూర్చుకున్నట్లు భారతదేశానికల అవకాశాలను కూడా యిక్కడి సైనిక నిపుణులు అంగీకరించారు ప్రస్తుత పరిస్థితులో ఉన్నట్టుగా ప్రయోగం చేసే హెలికాప్టర్లు, జెట్ యుద్ధ విమానాలు, రవాణా విమానాలంటే సైనిక సామగ్రిని దండిగా సేకరిస్తే తప్ప చైనీయులను తరిమివేయటం భారతదేశానికి సాధ్యంకాదని వీరంటున్నారు

పాశ్చాత్య దేశాలనుంచి అలాంటి సహాయాలను

ఎమన్ కు జోర్డాన్ సేన

అమ్మాన్, అక్టోబరు 20. పదిచ్యుతుడైన ఎమెన్ రాజు ఇమామ్ ముహమ్మద్ బిన్ బాదర్ తోగల పక్షంలో ఎమెన్‌కు సైన్యాలు పంపగలమని జోర్డాన్ ప్రధాని శ్రీ వాస్ ఫిలిజ్ టాలీ నేడు హెచ్చరించారు.

ఎమెన్‌లో విదేశాల జోక్యం కొనసాగే పక్షంలో రాజరికం రక్షణకు సైన్యాలు పంపగలమని ఆయన అన్నారు.

ఎమెన్ అంతరంగిక వ్యవహారాలలో ఈజిప్టు జోక్యాన్ని ఆయన ఖండించారు.

స్నానాపై మూడుదిశలలో ముట్టడి సన్నాహం

అమ్మాన్, అక్టోబరు 20 ఇయాం ముహమ్మద్ పట్ల భక్తిప్రపత్తులు కల దళాలు ఎమనీ రాజధానియైన సనాపై ఉత్తర, పశ్చిమ, తూర్పుదిశల నుంచి ముట్టడి జరిపేందుకు అయత్నాలు సాగుతున్నట్లు అమ్మాన్ రేడియో నేడు ప్రకటించింది.

సనాకు ఉత్తరంగా దాదాపు 96 మైళ్ల దూరంలోగల ప్రజలింలో ఆ దళాలు సమీకరించబడినవని, హిజ్జాచుట్టుపట్ల తీవ్ర సంఘర్షణలు జరుగుతున్నవనికూడా తెలియజేసింది.

భారత్‌కు ఇరాక్ ముడినూనె

సప్లయికి అవకాశం: మంత్రి సల్మాన్ వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 20. ఇరాక్ భారతదేశానికి ముడినూనె సరఫరా చేయటానికి గట్టి అవకాశమున్నదని ఇరాక్ నూనె వ్యవహారాల మంత్రి మహమ్మద్ సల్మాన్ చెప్పారు.

"మాకు నూనె కావాలి మీకు నూనె ఉంది" అని భారతదేశంలో ఏడు రోజుల పర్యటనను ముగించుకొన్న ఆయన తిరుగు ప్రయాణానికి విలేఖరులతో అన్నారు.

శ్రీ సల్మాన్ నేడు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌ను, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను కలుసుకొని సంభాషించారు.

వాటికన్, అక్టోబరు 20 పోప్ కాథలిక్ పాంటిఫ్ల భేటికి హాలుకు అంత్యక్రియలు జరిపే విధానాన్ని మార్చుతూ పోప్ జాన్ 23 ఒక ఉత్తర్వు జారీ చేశారు. పునఃపరిశీలన "వతికన్ 12"ను సమాధి చేసేటప్పుడు కనుపించిన కొన్ని అవశేషాలను మళ్లీ జరక్కుండా ఇలా చేశారు.

సమాధిచేయడానికి సంబంధించిన కొన్ని నిబంధనలను పునఃపరిశీలన పోప్ రూపొందించినవి. పోప్ జాన్ మార్చారు. వివరాలు ఇంకా అందలేదు.

ఢిల్లీలో జరిగిన రాష్ట్రవిద్యామంత్రుల సమావేశ దృశ్యం. ఆంధ్ర విద్యామంత్రి శ్రీ పి వి జి రాజుతోపాటు అస్సాం విద్యామంత్రిని కూడా ఈ చిత్రంలో చూడవచ్చు

గోరఖ్‌పూర్ పోలీసుకాల్పులు: దర్యాప్తుసంఘం ఏర్పాటు

లక్నో, అక్టోబరు 21 అక్టోబరు 20 న నేడీన గోరఖ్‌పూర్‌లో జరిగిన పోలీసు కాల్పులనుగురించి దర్యాప్తు జరపటానికి నేడు ముఖ్యమంత్రి శ్రీ సి బి గుప్తా అధ్యక్షతన సమావేశమైన మంత్రిమండలి జస్టిస్ శ్రీ బి ముఖర్జీ ఒక్కరే సభ్యులుగా విచారణ సంఘాన్ని నియమించింది.

గోరఖ్‌పూర్ అల్లర్లలో పోలీసు కాల్పుల ఫలితంగా ఇద్దరు మరణించారని, 52 మంది గాయపడ్డారని గోరఖ్‌పూర్ జిల్లా మేజస్ట్రేటు ప్రకటించారు. ప్రజలు రాళ్ళు విసరటంవల్ల ఒక పోలీసు ఫ్లాటాధికారి, 6 గురు పోలీసు కాన్స్టేబుళ్లతో సహా 64 మంది పోలీసులు గాయపడ్డారని ప్రకటన పేర్కొంది. ఈ సందర్భంలో ఇంతవరకు 35 మంది అరెస్టు చేయబడ్డారు.

అక్టోబరు 19వ తేదీరాత్రి పోలీసులు కొంతమంది ప్రజలమధ్య స్వల్ప సంఘర్షణ జరగటంతో ఈ అల్లరి ప్రారంభిమయ్యాయి. అక్టోబరు 20 వ తేదీ పుదయం విశ్వవిద్యాలయ విద్యార్థులతో సహా కొందరు ట్రాఫిక్ పోలీసును హింసించారు.

తర్వాత పోలీసు అక్రమాలనుగురించి నిరసన తెలియజేస్తూ విద్యార్థులు పూర్తిగా తోవలో ఒక పోలీసును చిదుకగొట్టారు. పోలీసులు రావటంతో గుంపు వారిపై రాళ్ళువిసిరింది. సంఘర్షణ పెరగటంతో పోలీసులు లాఠీఛార్జీ కాల్పులు జరిపారు.

బంజర్ల పంపిణీ

ప్రత్యేక సిబ్బందిని రద్దు చేసినందుకు విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబరు 21 — ఆంధ్రప్రదేశ్ అఖిల పనుకబడిన తరగతుల సమాఖ్య కార్యదర్శి శ్రీ విశ్వనాథ్ అధ్యక్షతన సమావేశమై హరిజనులకు, భూమిలేనివారికి బంజర్ల పంపిణీ నిమిత్తము శ్రీ పి శ్రీనివాస్ మంత్రివర్గము ఏర్పాటుచేసిన ప్రత్యేక సిబ్బందిని తీసివేసినందుకు విరసించారు. ఈ కార్యక్రమమును పూర్తిచేయుటకు ప్రత్యేక సిబ్బందిని పునరుద్ధరించాలని, అంతవరకు బంజర్లను ఏలం వేయకూడదని కోరారు.

పాంఘిక సంక్షేమ కార్యక్రమాన్ని జిల్లాపరిషత్, పంచాయతీ సమితులకు అప్పగించినందుకు ఆక్షేపణ తెలుపుతూ ఒక తీర్మానమన్నారు.

హరిజన గిరిజన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు కళాశాలలు ఉన్న తిరుపతి, కాకినాడ, అనంతపురం, నిజామాబాద్ ప్రాంతాలలో అధ్యాపకులను నీడా మించాలని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పండితులు చేసిన నిర్ణయానికి హర్షము తెలుపుతూ మరొకతీర్మానము చేశారు.

మరొకతీర్మానములో ఉద్యోగాలలోను, కళాశాల ప్రవేశములలోను హరిజనుల స్థానాలను 16 నుంచి 12 కు తగ్గించినందుకు తీవ్రముగా విమర్శించారు. వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇచ్చేనిమిత్తము తగినంత మొత్తమును కేటాయించాలని కోరారు.

దక్షిణప్రాంత పారిశ్రామికవేత్తలసమావేశం

మద్రాస్, అక్టోబరు 22 భారత వాణిజ్య, పరిశ్రమల మండలుల సమాఖ్య యాజమాన్యమున అక్టోబరు 28 వ తేదీన ఇక్కడ దక్షిణాది లోని పాలుగు రాష్ట్రాల పారిశ్రామిక వేత్తల సమావేశము జరుగనున్నది. సమాఖ్య అధ్యక్షుడు శ్రీ శ్రీయాన్స్ ప్రసాద్ కైన్ ప్రారంభిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో సహా 300 మంది ప్రతినిధులు హాజరవుతారు. మద్రాస్, మైసూరు, కేరళ, ఆంధ్ర ప్రదేశ్ నుండి 25 వాణిజ్య మండలుల సమాఖ్యలో సభ్యులుగా వున్నాయి.

రష్యా రాయబారి సముద్రంలో మునక

రియోడిజనిరో అక్టోబర్ 21: బ్రజిల్‌లోని రష్యా రాయబారి శ్రీ ఇలియా చెర్నొషెవ్ ఇచటికి సమీపంలోవున్న తైరియో ప్రాంతంలో ఈతకు వెళ్ళి మునిగిపోయారని నేడు రియోడి జనిరో రేడియో ప్రకటించింది. తర్వాత బ్రజిల్‌లోని రష్యా దౌత్యపతి నిధివర్గం ఈ సంగతిని ధృవపరిచింది.

సుగాలీ కుటుంబాలకు భూపంపులు

ముఖ్యమంత్రికి విన్నపం

హైదరాబాద్, అక్టోబరు 21 శ్రీశైలం-దోర్నాల రాజాలో చిటుతండెదగర 50 సుగాలీ కుటుంబాలకు 250 యకరాల భూమికి వెంటనే పట్టాలు ఇప్పించాలని, ఇదివరకు చేసిన కేటాయింపును రద్దుచేసి, ఇచ్చినప్రత్యామ్నాయాలను ఉపసంహరించుకోవాలని శ్రీ జంగారెడ్డి, జి వి రమణయ్య, ఎస్ ఎన్ యం ప్రసాదీ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి పాలుధూతితో పరిశీలిస్తామన్నారు.

హిందీ అభివృద్ధి చెందలేదు కాబట్టే ఇంగ్లీషు అవసరం

లాల్ బహదూర్ స్పష్టీకరణ: ప్రాంతీయ భాషలను ప్రోత్సహించాలని విజ్ఞప్తి

అల్వార్, అక్టోబరు 21: దేశంలో వివిధ రాష్ట్రాలు పరస్పరం అర్థంచేసుకోడానికి ఇంగ్లీషుభాషను ఇప్పుడు ఉన్నట్లే వుంచాలని, దాని స్థానంలో హిందీని ప్రవేశపెడితే పరిపోదా అంటే సరిపోదని, హిందీఇంకా అందుకు తగినట్లు అభివృద్ధిచెందలేదని దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు ఇచ్చట ఉద్ఘాటించారు.

రాష్ట్రాలలో ప్రాంతీయ భాషలకు అధికార భాషలగాను, బోధనా భాషలగాను ప్రాముఖ్యంఇవ్వాలనేందేనని, అప్పుడే కొన్ని రాష్ట్రాలలో ఈ పని జరుగుతూ వస్తున్నదిగనుక, తక్కిన రాష్ట్రాలుగూడా ఆ రాష్ట్రాలపద్ధతిని అనుసరించి ప్రాంతీయభాషలను అభివృద్ధిలోకి తీసుకురావాలని ఆయన కోరారు.

ఇంగ్లీషును ఎందుకు అదనపు అధికారభాషగా సరి ఉంచవలసి వచ్చిందో వివరిస్తూ, హిందీ ఇంకా సరిగ్గా అభివృద్ధి చెందకపోవడం ఆయన కారణంగా చూపించారు. అందువల్ల ఇంగ్లీషును అదనపు అధికారభాషగా నిర్వహించక తప్పదన్నారు.

హిందీ ఉపాధ్యాయులను మందలిస్తూ "మీరు తమ ప్రదర్శనంతో వివిధ రాష్ట్రాలమధ్య సంబంధాలు తెగిపోవాలని అనుకుంటున్నారని నేను అనుకోడంలేదు. ఏ ప్రాంతంలో ఆ ప్రాంతంలో భాషేతరులనుబట్టి కొన్నిచోట్ల దేశం ఎప్రాంతానికి ఆప్రాంతంగా చీలిపోతుంది. అందువల్ల జాతీయఐక్యతాన్ని పెంపొందించడానికి ఇంగ్లీషు అవసరం అవుతున్నది" అన్నారు.

సాంబార్‌లో చచ్చిన తేలు

ఆస్పత్రిలో ఇద్దరి చేరిక

మద్రాస్, అక్టోబరు 21 నిన్న హాయంత్రము వర్కింగ్ పార్టీలో ఒక స్త్రీ భోజనము చేస్తూవుండగా సాంబారు అన్నంలో చచ్చిన తేలు కనబడింది.

సాంబారు కలుపుకొని కొంత అన్నం తరువాత మళ్లా సాంబారు కడ్డించుకునేటప్పుడు చచ్చిన తేలు కనబడింది. ఈ అనుభవానికి గురియైన పార్టీ టవున్ షేక్ సుల్తాన్ వీధిలో నివసించే పోర్టుమ్యాల్ చచ్చిన తేలును తీసుకొని వెంటనే జనరల్ ఆస్పత్రికి వెళ్లింది. ఆమెను, ఆ సాంబారు తినగిన ఆయిదుగురు బాలికలు మీనాక్షిని పరిశీలన నిమిత్తము ఆస్పత్రిలో చేర్చుకున్నారు. ఈ సాంబారు అన్నము తిన్న వారికి డాక్టరులుకూడా కేటాయిస్తోంది.

మద్రాస్‌లో కలరా

మరో 19 మంది ఆస్పత్రి ప్రవేశం

మద్రాస్, అక్టోబర్ 21 కలరా తగిలి మరో 19 మంది ఆస్పత్రిలో చేరడంతో మొత్తము కలరాతగిలిన వారి సంఖ్య 60 దాకా చేరింది. ఇవాళ ఉదయం చేరిన 19 మందిలో 18 మంది కోడంబాక్కంకు ఒకరు పెద్దాపేటకు చెందిన వారు వున్నారు.

కార్పొరేషన్ అధికారులు వ్యాధి నిరోధక చర్యలను ఉధృతముచేసి నిన్న 1800 మందికి ఇంజక్షనులు ఇచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ కార్పొరేషన్ ఉద్యోగులతో కలిసికోడంబాక్కములోని పరదరాజపురం వెళ్లి చూచి వచ్చారు. ఇక్కడ కలరా వ్యాధి ఎక్కువగా వున్నట్లు తెలుస్తోంది. ఇంతవరకు ఈ వ్యాధి కలవ ఒక వ్యక్తి మరణించాడు.

ఇంగ్లీషు ఉపాధ్యాయులకు బెంగుళూరులో శిక్షణాసంస్థ

దక్షిణాది రాష్ట్రాల విద్యామంత్రుల నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 20 ఆంధ్ర, మద్రాసు మైసూరు, కేరళ రాష్ట్రాల అవసరాలు తీర్చే నిమిత్తం దేశపు దీగులో ఒక ప్రాంతీయ సంస్థను ఏర్పాటుచేసి, ఇంగ్లీషు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ గరపాలని నేడు ఇక్కడ సమావేశమైన ఈ నాలుగు రాష్ట్రాల విద్యామంత్రులు తాత్కాలికంగా ఒక నిర్ణయానికి వచ్చారు.

అనూ రాష్ట్రాలు వినియోగించుకోటాన్నిబట్టి, ఈ సంస్థ కయ్యే పెట్టుబడి ఖర్చులను, పాలుపరి ఖర్చులను నాలుగు రాష్ట్రాలూ కాటాలు చేసుకుని భరించాలని కూడా వీరు అంగీకరించారు.

(ఆంధ్ర, మద్రాసు, మైసూరు విద్యామంత్రులు శ్రీయుతులు పి. వి. జి రాజు, ఎం. భక్తవత్సలం, ఎస్ ఆర్. కంఠీ సమావేశంలో పాల్గొన్నారు. కేరళ విద్యామంత్రి లేకపోవడంతో, ఆరోగ్య శాఖ ప్రభుత్వ ఉద్యోగి ఒకరు హాజరయ్యారు.

(బిటిఎన్ కాన్సిల్ సమావేశంతో ఇంగ్లీషు బోధనను అభివృద్ధిపరచడానికి మద్రాసులో ఇప్పుడు ప్రయత్నం జరుగుతోందని శ్రీ భక్తవత్సలం తెలియజేశారు. గత సంవత్సరం దక్షిణాది రాష్ట్రాల విద్యామంత్రులు చేసిన నిర్ణయాన్ని అనుసరించి, వచ్చేఏటినుంచీ మద్రాసులో మూడవతరగతి నుంచి ఇంగ్లీషు బోధన ప్రారంభించాలని యోచిస్తున్నట్లు తెల్పారు.

ఆంధ్ర విద్యామంత్రి శ్రీ పి వి జి రాజు మాట్లాడుతూ, ఇంగ్లీషుబోధకు సుశిక్షితులైన ఉపాధ్యాయులు తగినంత మందిలేరని చెప్పారు. ఆంధ్రలో మూడవతరగతినుంచే, ఇంగ్లీషు, హిందీ బోధిస్తున్నారని తెల్పారు.

డి. యం. కె. నాయకుల అరెస్టు

బెంగుళూరులో సభలపై నిషేధం

బెంగుళూరు, అక్టోబరు 21: పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్ కందప్పన్, మరో అయిదుగురు ద్రవిడమున్నేట్ర కజగము నాయకులను నగర పోలీసులు నేటి సాయంత్రము అరెస్టు చేశారు. పజ్జన్‌కాపు పర్కిల్, చిక్కాలే బాగేల దగ్గర డి యం. కె వాలంటీర్లను పోలీసులు చెదురగొట్టారు.

అరెస్టు అయిన అయిగురిలో కర్ణాటక డి యం కె కార్యదర్శి శ్రీ వి ద్రావిడమణి, శ్రీ గోపాలకృష్ణన్, (కె ఎఫ్) కె వోకన్, శ్రీ ముపరిబుద్దిన్ వున్నారు.

కర్ణాటక ద్రవిడ మున్నేట్రకజగం చిక్కాలే బాగేలో శ్రీ కందప్పన్ అధ్యక్షతన సభ ఏర్పాటుచేశారు. అయితే నిషేధాజ్ఞ అమలుజరిపినందున సభ జరుగలేదు. అక్కడ్డలంలో జరుగవలసిన డి యం. కె వ్యతిరేక వర్గసభారి సభ రద్దు చేయబడింది.

పోలీసులు లాఠీఛార్జి చేసినట్లు ఆరోపిస్తూ స్థానికడి.యం కె ఒక ప్రకటన వెలువరించారు. అయితే అధికారులు ఈ విషయాన్ని నిరాకరించారు.

ఏన్విల్

క్రిమిసంహారక ఆయింట్‌మెంట్

'ఏన్విల్' వాడి తామరమంది ఈరక నిమ్మక్తి పొందండి

'ఏన్విల్' కోశలను రక్షించును ఒరుపులను మొటిమలను కీటక కాటలనుకూడా అమోఘంగా మాన్పును

అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్ (ఇంగ్లండులో స్థాపితం)

Anvil ANTISEPTIC OINTMENT

JWT ANV 5314 R TE AN 4



ఉత్పత్తిదారులు: సుహృద్ గైగి లిమిటెడ్ వాడి వాడి, కర్నూలు

పోర్టుకిస్ట్రిబ్యూటర్లు సుహృద్ గైగి ట్రేడింగ్ లిమిటెడ్ పోస్టు బాక్స్ 965, బొంబాయి 1 డి.ఆర్

TEL- BSTAS-10470

పాప్లిన్‌లు . షర్టింగులు

మెర్సిరైజ్డ్ ధోవతులు

ప్రింటెడ్ వాయిల్సు

మరియు లాన్స్

SANFORIZED

of CLUETT PEABODY & CO INC

రైపూరు మిల్సు లిమిటెడ్, అహమదాబాద్

హాయి, ఉత్సాహం, ఆరోగ్యవంతం ...
లైఫ్‌బాయ్‌తో స్నానానంతరం మీరు వీటిని పొందుదురు క్రిములుఅంటకుండా ఎప్పుడూ తప్పించుకోవడమే మరి మీరు లైఫ్-బాయ్ సబ్బుతో స్నానం చేయునప్పుడు అది మురికిలోగల క్రిములను కడిగివేయును కాను లైఫ్‌బాయ్ వాడుటవల్ల కుటుంబంలోఅందరి జీవితం ఆరోగ్యవంతం!

ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో, అక్కడ ఆరోగ్యము వున్నది!

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

L.29-X31 TL



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd, by S Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1 Editor S Sambhu Prasad. Phone. Madras 22244 & 21747 Hyderabad 5703